# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 14, మార్చి 2025 | 16 పేజీలు





8వ పేజీలో...

## మహిళలను గౌరవిస్తూ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలి

- మన ఇళ్ళల్లో అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను పెంచాలి
- మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి
- ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

---





# జలగం శ్రమతో పెదవాగుకు..
# పునర్జన్మ

### వెంగళరావు నిర్మిస్తే ప్రసాదరావు ప్రాణం పోస్తున్నారు

- ఈనెల 17న జాతీయ ఎస్‌టి కమీషన్ అధ్యయనం
- గతేడాది ధ్వంసమైన ప్రాజెక్ట్
- నేటిదాకా మోక్షం లేదు
- ఎపి వాటాధనం రానిదే అడుగు పడదు
- రాజ్యాంగ సంస్థ దృష్టిసారించడంతో చిగురించిన ఆశలు
- ఆయకట్టు రైతుల అత్యవసర సమావేశం
- ప్రభుత్వ పరంగా ఏర్పాట్లు ముమ్మరం
- అందుబాటులో ఉన్న గెస్ట్‌హౌస్‌లు రిజర్వ్‌చేశారు

జీవితంలో కొన్ని సంఘటనలు చాలా విచిత్రంగా ఉంటాయి. జలగం వెంగళరావు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఆయనే స్వయంగా మంజూరు చేసి నిర్మించిన పెదవాగు ప్రాజెక్ట్ 2024 జూలై వరదల్లో నామరూపాల్లేకుండా కొట్టుకుపోయింది. దీని పునరుద్ధరణ... కాదు..కాదు పునర్జన్మ అనేది మళ్ళీ ఆయన తనయుడు మాజీ మంత్రి జలగం.ప్రసాదరావు చేతులమీదుగా సాకారం కాబోవడం నిజంగా ఇదేదో ప్రకృతి ధర్మమేనేమో అనిపిస్తుంది. యాధృచ్ఛికమైనా గానీ కాస్త విచిత్రం కూడాను. నేరుగా విషయంలోకి వస్తే.,"నేషనల్ కమీషన్ ఫర్ షెడ్యూల్డ్‌ట్రైబ్స్" ప్రతినిధులు ఈనెల 17 సాయంత్రం 6.30కి శిథిలమైన ప్రాజెక్ట్ దుస్థితిని కళ్లారా చూడ్డానికి వస్తున్నారు.

అశ్వారావుపేట-ప్రభాతవార్త

16 లో..

---




# బాండు మొక్కజొన్న పేరిట..
# బడా మోసం

### బహుళ జాతి కంపెనీ పేరిట భారీ అక్రమాలు

- దిగుబడులు రాక నష్టపోయిన రైతాంగం
- నట్టేట ముంచిన నకిలీ విత్తనాలు
- దగా పడ్డ రైతులు
- నష్ట పరిహారం చెల్లించాలంటున్న బాధితులు
- మొహం చాటేసిన కంపెనీ ప్రతినిధులు
- లభోదిబో అంటున్న గిరిజన రైతులు
- కలెక్టర్ దృష్టి సారించాలని రైతుల విన్నపం

చర్ల: మార్చి13, ప్రభాతవార్త :
ఏజన్సీ ప్రాంతంలో రోజురోజుకు కార్పొరేట్ వ్యవసాయం విస్తరిస్తుంది..ఈ ప్రాంతంలో ఉన్న గిరిజన చట్టాల ప్రకారం కార్పొరేట్ వ్యవసాయ ఒప్పందాలు



2వ పేజీలో...

---




16వ పేజీలో...

- ఆగస్టు 15 నాటికి గ్రీన్ ఫీల్డ్ రోడ్డు జాతి కి అంకితం
- యాతాలకుంట ప్రాజెక్ట్ వద్ద మంత్రి తుమ్మల

# సత్తుపల్లికి ఏడు నెలల్లో..
# గోదావరి జలాలు

### ఉగాదికి కల్లూరు గూడెంలో పామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన

సత్తుపల్లి మార్చి 12 ప్రభాతవార్త
సత్తుపల్లి ప్రాంత రైతాంగానికి రానున్న ఏడు నెలల కాలంలో గోదావరి జిల్లాలను తీసుకొచ్చి వారి భూములు సస్యశ్యామలం చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నావని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చెప్పారు. సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో జరుగుతున్న సీతారామ ప్రాజెక్టు

---

## మావోయిస్టు ఉద్యమానికి భారీ నష్టం

- బీజాపూర్ జిల్లాలో 17 మంది మావోయిస్టుల లొంగుబాటు
- 9 మందిపై 24 లక్షల రివార్డు
- లొంగిపోయిన వారిలో డివిజన్ ఏరియా కమిటీ మెంబర్లు



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

2వ పేజీలో...

# బాండు మొక్కజొన్న పేరిట బడా మోసం

(మొదటి పేజీ తరువాయి..)

చేసుకొని వ్యవసాయం చెయ్యడం చట్టరిత్యా నేరం... గోదావరి తాలిపేరు పరివాహక ప్రాంతంలో ఉన్న సారవంతమైన భూములపై కార్పోరేట్ కంపెనీల కన్ను పడింది.ఇక్కడి గిరిజన గిరిజనేతర రైతులతో దళారీ ( మధ్యవర్తులు) ద్వారా అనధికార ఒప్పందాలు చేసుకొని కార్పొరేట్ వ్యవసాయానికి తెరలేపారు.గత కొంత కాలంగా గుట్టుగా సాగుతున్న కార్పొరేట్ వ్యవసాయంపై సంభందిత అధికారులకు తెలిసినా తెలియనట్లు వ్యవహరించడంతో కార్పొరేట్( బాండు వ్యవసాయం ) ముసుగులో బినామీలు రంగ ప్రవేశం చేసి అమాయక రైతుల అవసరాలను అసరగా చేసుకొని అందిన కాడికి దండుకున్నారు...బాండు వ్యవసాయంలో ఆధిక లాభాలు అర్జిస్తారని చెప్పి రైతులను నట్టేట ముంచుతున్నారు....ఇటీవల ఏజన్సీ లో ప్రాంతంలో బాండు వ్యవసాయం పేరిట వందల కోట్లు వ్యాపారం ఏజన్సీ ప్రాంతంలో సాగువుతుంది. గోదావరి తాలిపేరు పరివాహక ప్రాంతంలో ఉన్న వ్యవసాయ భూముల్లో అనధికార బాండు పేరిట మిర్చి వరి మొక్కజొన్న పంటలు ( బాండు ) కార్పొరేట్ వ్యవసాయం సాగుతుంది.ఇటీవల మండలంలోని గీసరెల్లి పెదముడిసిలేరు చిన ముడిసిలేరు రాళ్లపురం ఉయ్యాల మడుగు గ్రామాలలోని రైతులతో ఓ బహుళజాతి కంపెనీ చెందిన మొక్కజొన్న ( బాండు ) వ్యవసాయం పేరిట రైతులతో అనధికార ఒప్పందాలు కుదుర్చుకున్నారు.రైతులతో మొదట ఒప్పందం చేసుకున్న సమయంలో మా కంపెనీ మొక్కజొన్న వేస్తే అధిక దిగుబడి వస్తాయని ఎకరానికి నాలుగు నుండి ఐదు టన్నుల దిగుమతి వస్తుందని టన్నుకు 36 వేలు చెల్లిస్తామని తప్పని సరిగా ఒప్పంద అగ్రిమెంట్ చేసుకుందామని నమ్మబలికారు కంపెనీ ప్రతినిధుల మాట నమ్మని గిరిజన రైతులు బాండు మొక్కజొన్న సాగుకు ఒప్పుకున్నారు.ఇదే అదునుగా బావించిన కంపెనీ దళారీ ప్రతినిధులు సుమారు 200 ఎకరాల్లో రైతులు మొక్క జొన్న సాగుకు విత్తనాలను అందించారు..బాండు వ్యవసాయం చేసిన రైతులు కంపెనీ ప్రతినిధుల చెప్పిన మాటల ప్రకారం ఎకరాకు నాలుగు టన్నులు కాదుకదా కనీసం రెండు టన్నులు కూడా రాకపోవడం గమనార్హం... కొందరి రైతుల సాగు సమయంలో చేను సంవృద్ధిగా ఎదిగిన కంకులు విపరీతంగా వచ్చినా అందులో నాసిరకం పాలుపోసుకోని పేలకంకులు రావడంతో దగాకు గురైనట్లు గుర్తించారు.కంపెనీ ప్రతినిధులు పంపినీ చేసిన విత్తనంలోనే లోపం ఉందని గుర్తించి వారిని నిలదీయగా నష్టపరిహారం చెల్లిస్తామని పండిన కొద్దోగొప్పో పంటను తరలించుకొని ఇప్పుడు మొహం చేటేస్తున్నారని ఇదేమని అడిగితే నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పి తీరా ఇప్పుడు పత్తాలేకుండా దాటవేత దోరణిలో సమాదానం చెప్తున్నారని గిరిజన రైతులు వాపొతున్నారు.. పెట్టుబడి సాయం పేరిట టోకరా...బాండు మొక్క జొన్న సాగు చేస్తే అందుకు అవసరమైన విత్తనాలు పురుగు మందులు కూలీల ఖర్చులు అన్నీ తామే భరిస్తామని ఎకరా మొక్క జొన్న సాగుకు 20 వేల రూపాయలు అందిస్తామన్నారు.రైతులు మొక్కజొన్న విత్తనాలు వేసిన తర్వాత అందుకు అవసరమైన ఎరువులు పురుగుమందులు సరైన సమయంలో అందించకుండా పెట్టుబడి సాయంలోనూ కోత విధించారని నాన్యమైన పురుగు మందులు అందించకుండా ధర తక్కువ మందులు కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ తెచ్చి ఇచ్చే వారని ఇదేమని అడిగితే ఇవి కూడా మంచిమందులే అని నమ్మించే వారని గిరిజన రైతులు వాపొయారు..ఒప్పంద పత్రాల మాటపై ఉలుకుపలుకు లేదు..మొక్క జొన్న బాండు ఇచ్చే క్రమంలో కుదుర్చుకున్న ఒప్పందం ( అగ్రిమెంట్ ) పై పలుమార్లు కంపెనీ ప్రతినిధులను అడిగినా మాట దాటేసే దోరణిలో వ్యవహరించారని ఇదేంటి అని ప్రశ్నించగా మీకేందుకు మీమున్నాంగా ఎటువంటి నష్టం జరగదని మమ్మల్ని నమ్మండి అని చెప్పుకొచ్చారని ఉయ్యాల మడుగు రైతులు తెలిపారు..బిల్లులు లేకుండానే పురుగు మందులు ఎరువుల సరఫరా..మొక్కజొన్న బాండు వ్యవసాయం చేసే క్రమంలో కంపెనీ దళారులు ఎరువులు పురుగు మందులు సరఫరా చేసిన క్రమంలో అందుకు సంభందించిన ఎటువంటి బిల్లులు తమకు ఇవ్వలేదని వాళ్లే ఓ ప్రవేటుగా ఓ ఖాతా బుక్ రాసుకొని మాకు ఇవ్వని మందులు కూడా లెక్కల్లో చూపించారని అన్నారు.ఇదేమని ప్రశ్నిస్తే మీరు వాడిన మందులే అని బుకాయిస్తున్నారని అన్నారు..అధిక వడ్డీలు వసూళ్లు..సాగు చేసిన పంటకు దిగుబడి రాక ఒకవైపు బాధపడుతుంటే సాగుకాలంలో అందించిన పెట్టుబడి సాయం ( నగదు ) వడ్డీ వెయ్యడం వాడిన పురుగుమందులకు బహిరంగ మార్కెట్ మందులపై ఉన్న ఎంఆర్పీ రేట్ల కంటే అధికంగా వసూలు చేస్తూ తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని ఉయ్యాల మడుగు గ్రామానికి చెందిన గిరిజన రైతులు వాసం వెంకటేశ్వర్లు శ్యామల శేఖర్ వాసం కన్నారావు శ్యామల లక్ష్మణరావు మడకం శంకర్ తదితర రైతులు వాపొయారు..మా గ్రామంలో సుమారు 18 మంది రైతులు 53 ఎకరాల్లో బాండు మొక్కజొన్న వ్యవసాయం చేసామని అన్నారు.బాండు వ్యవసాయం చేసేందుకు తమకు సత్యనారాయణ పురం గ్రామానికి చెందిన వాసురాజు చినముడిసిలేరు గ్రామానికి కొప్పుల శ్రీనులే కారణం అని వారి వలనే నష్టపొయామని తమకు న్యాయం చెయ్యాలని రైతులు తెలిపారు..ఈ ఘటనపై వ్యవసాయ ఉన్నతాధికారులు ఐటిడిఏ పిఓ జిల్లా కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చెయ్యాలని గిరిజన రైతులు వేడుకున్నారు...విచారించి చర్యలు తీసుకుంటాం..ఏడిఏ బి.సుధాకర్బాండు వ్యవసాయంలో గిరిజన రైతులు నష్టపొయారనే విషయం రైతుల నుండి తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని విషయం మండల వ్యవసాయ అధికారి ద్వారా తమ దృష్టికి వచ్చిందని శాఖ పరంగా విచారించి నివేదిక అందించాలని అదేశించినట్లు ఆయన ప్రభాత వార్తకు తెలిపారు..

## మావోయిస్టులకు ఉద్యమానికి భారీ నష్టం

**చర్ల : మార్చి 13,(ప్రభాతవార్త)**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లుతుంది.గడిచిన ఏడాదిన్నర కాలంలో అనేక మంది ఎన్ కౌంటర్లలో మృతిచెందిగా పదుల సంఖ్యలో మావోల లొంగుబాట్లు జరిగాయి. అనేక మందిని అరెస్టు చేసారు.ఇటీవల దండకారణ్యంలో మావోలపై ముప్పేట దాడిచేస్తూ దండకారణ్యాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని బలగాలు ముందుకు సాగుతున్నాయి మరోవైపు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో శరవేగంగా బేస్ క్యాంపుల నిర్మాణాలు జరుగుతున్నాయి.ఇదే క్రమంలో సహచరుల లొంగుబాట్లతో ఉద్యమానికి కొంత ఒడిదొడుకు ఎదురౌతున్నాయు.తాజాగా బీజాపూర్ జిల్లా గంగలూరు ఏరియా కమిటీలో క్రియాశీలకంగా ఉన్న 17 మంది మావోయిస్టులు మావోయిస్టు భావజాలాన్ని వదిలి పొలీసు ఉన్నతాధికారుల ఎదుట లొంగిపొయారు.లొంగిపోయిన వారిలో 17 మంది మావోయిస్టులు ఉండగా వీరిలో 09 మంది పై 24 లక్షల రివార్డు ఉన్నట్లు బీజాపూర్ పోలీసులు వెల్లడించారు.లొంగిపొయిన వారిలో డివిజన్ కమిటీ మెంబర్ ఏరియా కమిటీ మెంబర్లు ఇద్దరు మిలిషియా ప్లాటూన్ కమాండర్ ఇద్దరయ జనతన సర్కార్ అధ్యక్షుడు ఒకరు దీరిలీళీ అధ్యక్షుడు ఒకరు పార్టీ సభ్యుడు , రీతిలీళీ అధ్యక్షుడు జనతన సర్కార్ ఉపాధ్యక్షులు ఇద్దరు ప్లాటూన్ డిప్యూటీ కమాండర్ జనతన సర్కార్ సభ్యుడు నలుగులు బిశిది సభ్యుడు ఒకరు ఉన్నారు. గంగళూరు ఏరియా కమిటీ దీజుదిలీ మెడియం దినేష్ మోడీయం ఏరియా కమిటీ సభ్యురాలు తన భార్యతో సహా పోలీసుల ముందు లొంగిపోయారు.బీజాపూర్ జిల్లాలో కొత్తగా వెలుస్తున్న భద్రతా శిబిరాలు పోలీసుల ఒత్తిడి పెరగడం మరియు మావోయిస్టు సంస్థ నిరంతర నష్టాలను చవిచూడటం వలన, డివిసిఎం స్థాయి మావోయిస్టు, ఇతర రివార్డు పొందిన మావోయిస్టులతో కలిసి పోలీసుల ముందు లొంగిపోయారు.ప్రభుత్వం అభివృద్ధి ఆధారిత పనులు రోడ్ల విస్తరణ రవాణా సౌకర్యాలు, నీరు, విద్యుత్ మరియు ప్రభుత్వ ఇతర సంక్షేమ పథకాలు గ్రామస్తులకు చేరడం ప్రారంభించాయి, భద్రతా దళాలు గ్రామస్తులతో సానుకూల సంభాషణ, కమ్యూనిటీ పోలీసింగ్ కింద ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి సమాచారం మరియు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ లొంగుబాటు మరియు పునరావాస విధానం యొక్క విస్తృత ప్రచారం మావోయిస్టు సంస్థ పట్ల భ్రమలకు దారితీశాయని పోలిసులు వెళ్ళడించారు. సంస్థ ఆలోచనల పట్ల భ్రమలు మరియు నిరాశ ఉద్యమంలో పెరుగుతున్న అంతర్గత విభేదాల కారణంగా, మావోలు జనజీవన స్రవంతిలో చేరి కుటుంబంతో మెరుగైన జీవితాన్ని గడపాలనే కోరికతో లొంగిపోతున్నారని అన్నారు.2025 లో ఇప్పటివరకు 65 మంది మావోయిస్టులు లొంగిపోగా 137 మంది మావోయిస్టులను అరెస్టు చేసామని ఇప్పటి వరకు వివిధ ఎన్‌కౌంటర్లలో 56 మంది మావోయిస్టులు మరణించారని చత్తీస్‌గఢ్ పొలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

## చెల్లని చెక్కు కేసులో 6 నెలలు జైలు శిక్ష

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త**

ఖమ్మం పట్టణం చెందిన చెల్లని చెక్కు కేసు లో నిందితుడైన కె. గోపి రవీంద్ర నాధ్ కుమార్ కు 6 నెలలు శిక్షతో పాటు పిర్యాదికి 2 లక్షలు రూపాయలను పిర్యా దికి చెల్లించాలని ఖమ్మం మధ్యాపాన అబ్కారి ప్రత్యేక కోర్టు న్యాయాధికారి రాళ్ళబండి శాంతిలత గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఖమ్మం పట్టణం, రోటరీ నగర్ కు చెందిన పిర్యాది బి. వెంకటేశ్వరరావు వద్ద నింది తుడు తన కుటుంబ అవసరాల నిమిత్తం 2352016ను 2లక్షల రుపాయలను అప్పుగా తీసుకొని పిర్యాదికి చెక్కు ను జారి చేసినాడు. అట్టి చెక్కు ను పిర్యాది తన బ్యాంక్ ఖాతా లో జమ చేయగా, నిందితుని ఖాతాలో సరిపడ నగదు లేకపోవడంతో తిరస్కరణకు గురి అయి నది. పిర్యాది తన న్యాయవాది అయిన చుంచుల మల్లికార్జున రావు ద్వారా లీగల్ నోటీస్ జారి చేసి కోర్టు లో నిందితుని పై ప్రైవేటు కేసు దాఖలు చేసినారు. అట్టి కేసును విచారించిన న్యాయాదికారి నిందితుని పై నేరం ఋజువు కావడంతో పై విధంగా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

## దండకారణ్యంలో శృతిమించిన భద్రతా బలగాల ఆగడాలు

### అదివాసీ గ్రామాలపై దాడులుచిత్రహింసలకు గురిచేస్తున్నారు

### కెర్వాపట్ ఏరియా కమిటీ కార్యదర్శి తెగులు పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో ఆరోపణ

**చర్ల : మార్చి 3, ( ప్రభాతవార్త )**

దండకారణ్యంలో మావోల ఏరివేత పేరుతో సాగుతున్న సెర్చ్ ఆపరేషన్ లో బలగాల ఆగడాలు శృతిమించుతున్నాయని గ్రమాలపై పడి వారి సామాగ్రినీ మూగజీవాలపై విచక్షణా రహితంగా ప్రవర్తిస్తున్నారని కెర్వాపట్ పరియా కమిటీ కార్యదర్శి పేరిట గురువారం పత్రికలకు లేఖ విడుదల చేసారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నాయకత్వంలో సుక్మా దంతెవాడబీజాపూర్ జిల్లాల సాయుధ బలగాలు చేపట్టిన ఆపరేషన్ ఖికాగర్ దమన్‌ఖి తీవ్రతరం కింద ప్రాంత ఖండన పేరుతో అంతర్గత ప్రాంతాల్లో జరుగుతున్న దోపిడీని తీవ్రంగా ఖండించారు.ఫిబ్రవరి 13న వేలాది మంది సాయుధ బలగాలు మూడు పంచాయతీలను (నగరం ఎల్లంపల్లి గోగుండ)పంచాయతీ ప్రజలను చుట్టుముట్టి విచారణ శోధన చేసారరని ఈ క్రమంలో గోగుండాకు చెందిన దుంగిన్ పారాకు చెందిన పొడియం సన్నకు చెందిన మేకను బలవంతంగా చంపి తినేశారని ఆరోపించారు. ప్రజలపై అక్రమ కాల్పులు, సెల్ ఫోన్ల దహనం చెయ్యడం చేసారని పొలీదుల రాకను చూసి సోమకు చెందిన కుక్క మొరుగడంతో ఇంట్లోకి కాల్పులు జరిపి కుక్కను చంపేసారని అన్నారు. మిల్లింగ్ చేసిన పిండిని సాయుధ బలగాలు బలవంతంగా తీసుకెళ్లారని అన్నారు.గమార్చి 9న సాయుధ బలగాలు గోగుండ పంచాయతీని అన్ని వైపుల నుండి చుట్టుముట్టి రాత్రంతా సోదాలు చేసారని దుగిన్ పారాకు చెందిన పొడియం అయిత దెగ్గర ఆరువందల రూపాయల నగదును దోచుకున్నారని తెలిపారు.ఈ విధంగా దోపిడీ ప్రభుత్వాల సాయుధ దళాలు అమాయక గిరిజనులను దోచుకోవడం మరియు హింసించడం దండకారణ్యంలో పరిపాటిగా మారిందని ప్రజల రోజువారీ ఉపయోగకరమైన వస్తువులను దోచుకోవడం మరియు పెంపుడు జంతువులను చంపడం సాయుధ దళాల యొక్క సాధారణ ఆచారంగా మారింది. ఇక్కడ నీరు, అడవులు, భూమి, వనరులు అన్నీటినీ బడా పెట్టుబడిదారులకు అప్పగించాలని పాలక ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని కానీ మావోయిస్టు పార్టీ నాయకత్వంలో జరుగుతున్న ప్రజాయుద్ధం, ప్రజా ఉద్యమం కారణంగా సాద్యకావడం లేదన్నారు.ఇక్కడి ప్రజలు తమ ప్రాణాలను పణంగా పెట్టి నీరు, అడవులు, భూమి, వనరులను కాపాడుకునేందుకు పోరాడుతున్నారు. ఈ అమాయక గిరిజనులపై జరుగుతున్న అక్రమ దోపిడీ మరియు హింసను ఆపాలని దేశవ్యాప్తంగా మానవ హక్కుల సంస్థలు, ప్రజాస్వామ్య మేధావులు, సామాజిక సంస్థలు మరియు వివిధ వర్గాలకు మేము విజ్ఞప్తి చేస్తున్నాము.మావోయిస్ట్ పార్టీ స్వరం పెంచాలని విజ్ఞప్తి చేస్తుందనికెర్వపట్ పరియా కమిటీకార్యదర్శి తెగులు పేరిట పత్రిలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.

## మద్యం మత్తులో ఆరుగురుపై దాడి

### తీవ్రంగా గాయపడిన చిన్నారి మోక్షి

### మహిళలపై అసభ్యకర ప్రవర్తన

### గోపాలపురంలో ఘటనపై విచారణ

**క్రైమ్ ఖమ్మం మార్చి 13 ప్రభాత వార్త**

మద్యం మత్తులో విచక్షణ కోల్పోయారు. తాగిన మైకలో మహిళల పట్లఅసభ్యకరంగా ప్రవర్తించారు, పచ్చని పెళ్లి బారాత్ లో చిచ్చు రేపి ఆరుగురు మీద దాడికి పాల్పడ్డారు, డాన్స్ చేస్తుండగా కొందరు వ్యక్తులు మోకముడిగా ఘర్షణ దిగారు, ఈ సంఘటన ఖమ్మం కానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపాలపురంలో చోటుచేసుకుంది పోలీసులు కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి, పచ్చని పెళ్లి మండపం లో కొందరు ఆకతాయిల వల్ల ఘర్షణ వాతావరణం దారి తీసింది, రఘునాథపాలెం మండలం గణేషరం గ్రామానికి చెందిన వారి బంధువులు అక్కడనుండి పెళ్లి జరుగుతున్న గోపాలపురం ప్రాంతానికి చేరుకున్నారు, ఆ సమయంలో ఊరేగింపు జరుగుతుండగా పెళ్లి కొడుకు తరపు వారు బాగా మద్యం సేవించి ఆడవాళ్ళను దూషించారు, ఈ సందర్భంగా అసభ్యకరంగా తిడుతూ డాన్స్ చేస్తూ క్రమంలో అమ్మాయి తరఫు వాళ్ళు వద్దని వారించారు, ఆ సమయంలో రాము, విజయ ,నజీర్ ,నవీన్ బన్నీ, సునీల్ ,భరత్ ,గణేష్ , అమర్ ,వీరన్న, అనే వ్యక్తులు తిట్టుకుంటూ కర్రలు రాళ్లతో దాడికి దిగారు, ఈ ఘటనలో మన్సూర్, మోక్షి త అనే చిన్నారికి బలమైన దెబ్బలు తగిలాయి, వెంటనే ఖమ్మం లోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు, భూక్య వంశీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# ఇష్టారాజ్యంగా 'విపత్తు' నిర్వహణ..??

**అలసత్వంలో అగ్నిమాపక శాఖాధికారులు సిబ్బంది ఆడిందే ఆట..పాడిందే పాట.**

**ఇప్పటికే రెండు,మూడు ఘటనల్లో ఘటనా స్థలానికి ఆలస్యంగా చేరుకున్నట్లు అభియోగాలు**

**తక్షణమే చర్యలు తీసుకోవాలంటున్న మండల ప్రజలు**



*కూసుమంచి, మార్చి 13 (ప్రభాతవార్త) :* ప్రమాదం అంటేనే అనుకోకుండా జరిగేది. అలాంటి అనుకోకుండా అకస్మాత్తుగా జరిగే ప్రమాదాలను నివారించాలంటే ప్రమాదం కంటే వేగంగా స్పందించి ధన, ప్రాణ నష్టాలను నివారించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం విపత్తు నిర్వహణ. ఇంత ప్రాధాన్యత ఉన్న విపత్తు నిర్వహణ విభాగంలో కూసుమంచి మండలంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడం చర్చనీయాంశమవుతుంది. మండలకేంద్రంలోని ఫైర్ స్టేషన్లో విధులలో ఉన్న సిబ్బంది నియోజకవర్గవ్యాప్తంగా అగ్నిప్రమాదాలు, విపత్తులు సంభవిస్తే వెంటనే స్పందించి నష్టనివారణ చర్యలు చేపట్టాల్సి ఉంది. కానీ అనునిత్యం అప్రమత్తంగా ఉండాల్సిన సిబ్బంది మాత్రం సాయంత్రం ఐదు గంటలు దాటిందో ఇక ఒంటిమీద ఉండాల్సి యూనిఫాం తీసేసి ఏంచక్కా షాట్, లోయర్, లో దుస్తులతో ఎంజాయ్ చేస్తూ ప్రమాదాల పట్ల వెంటనే స్పందించడంలేదనేది తేటతెల్లమయింది. గురువారం ఫైర్ స్టేషన్ను సందర్శించగా వాస్తవం కళ్లకు కట్టినట్లుగా బహిర్గతమైంది. డ్యూటీలో ఉండే సిబ్బంది మొత్తం యూనిఫాం తీసి గోడకు తగిలించి ఉండడంతో విపత్తు నిర్వహణపై ఎంత చిత్తశుద్ధి ఉందో తెలిసిపోయింది. ఇది నిత్యం కొనసాగుతున్నట్లు పరిశీలనలో తేలింది. సెల్ ఫోన్లలో రీల్స్ చూడడం, గేమ్స్ ఆడటం సమస్యపట్ల వెంటనే స్పందించకుండా ఉండడం పట్ల మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మండలంలో రెండు,మూడు అగ్నిప్రమాదాలు జరగగా ప్రమాద ఘటన వద్దకు ఫైర్ సిబ్బంది చేరే లోపే గ్రామస్తులే మంటలు చల్లార్చిన దాఖలాలూ లేకపోలేదు. అంటే సిబ్బంది ఇంత నిరక్ష్యంగా వ్యవహరించడంతోనే ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించలేక పోతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా విపత్తు నిర్వహణ సిబ్బంది విధుల పట్ల జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, కూసుమంచిలో డ్యూటీలో నిరక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాల్సిందిగా మండల ప్రజలు

# కొత్త లింగాలలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు



*కామేపల్లి, మార్చి 13 ప్రభాత వార్త:* పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు కామేపల్లి మండలం కొత్తలింగాల గ్రామం లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలను గురువారం ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ మాదిగ,ఎంఎస్పి జిల్లా నాయకులు పడిగెపల్లి ప్రభాకర్ మాదిగ, ఎమ్మెస్పీ మండల నాయకులు గుండ్ల ఆనందరావు మాదిగ, నంద్రు వెంకన్న మాదిగ, మండల నాయకులు పగిడిపల్లి కాటయ్య మాదిగ, మండల నాయకులు గుండ్ల మన్మథ మాదిగ లు నిరసన దీక్షలను ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 లతో పాటు ఉద్యోగ నియమకాలను నిలిపివేయాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ను అమలు చేస్తామని నిండు అసెంబ్లీ సాక్షి గా ప్రకటించారని అదే సందర్భంలో అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొస్తానని మాదిగలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి రాజకీయంగా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు సమాధి చేస్తారని తక్షణమే ఎస్సీ వర్గీకరణ చట్టం చేసి ఉద్యోగ నియమకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో మాదిగల ఆగ్రహానికి గురి కాక తప్పదు అని హెచ్చరించారు.

## నేరాలు-దారుణాలు

### ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని అశోక్నగర్ కాలనీలో ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం ఉదయం వెలుగు చూసింది. వివరాలలోకి వెళితే ... వీ.ఆర్.పురంకు చెందిన గద్దం ఆకాష్ (20) అనే యువకుడు గత కొన్ని రోజులుగా అశోక్నగర్ కాలనీలోని ఒక ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. గురువారం ఉదయం ఇంట్లో నుంచి బయటకు రాకపోవడంతో గమనించిన స్థానికులు చూడగా ఉరి వేసుకుని వేలాడుతున్నాడు. వెంటనే పట్టణ పోలీసులకు సమాచారం అందించడంతో పట్టణ ఎస్సై విజయలక్ష్మి సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి అనంతరం బంధువులకు అప్పగించారు. ఘటన జరిగిన ఇంట్లో ఆధారాల కోసం అన్వేషించగా కడుపు నొప్పికు సంబంధించి ఆసుపత్రులకు చెందిన రిపోర్టులను గుర్తించారు. సదరు ఆసుపత్రులలో విచారణ చేపట్టగా విపరీతంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడని, మెంటల్ ఫోబియా సైతం ఉండడంతో వైద్యులు ధైర్యం చెప్పినా అధైర్యానికి గురైనట్లు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### వివాహిత మహిళ అదృశ్యం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



వివాహిత మహిళ అదృశ్యమైన సంఘటన వెలుగుచూసింది. వివరాలలోకి వెళితే.. భద్రాచలం పట్టణంలోని ఏఎస్ఆర్ కాలనీకు చెందిన మనీషా అనే 23 సంవత్సరాలు గల వివాహిత ఈ నెల 3వ తేదీన ఇంట్లోనుంచి బయటకు వెళ్ళింది. కుటుంబసభ్యులు ఎంత వెతికినా మనీషా ఆచూకీ లభ్యం కాకపోవడంతో గురువారం పట్టణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై విజయలక్ష్మి కేసు నమోదు విచారణ చేపట్టారు. వివాహిత ఆచూకీ తెలిసిన వారు 8712682160ను సంప్రదించి వివరాలు తెలపాల్సిందిగా కోరారు.

### పండితాపురం పశువుల సంత వేలం వాయిదా

*కామేపల్లి, మార్చి 13 ప్రభాత వార్త:* మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పండితాపురం శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం పాట కనీస మద్దతు ధర రాకపోవడంతో వేలాన్ని వాయిదా వేశారు.గురువారం సంత ఆవరణం లో ప్రారంభం అయిన సంత వేలం పాట కనీస మద్దతు ధర 1 కోటి 50 లక్షల రూపాయలకు ప్రారంభమైంది. వేలం పాటలో కొమ్మినేపల్లి గ్రామానికి చెందిన భూక్య వీరన్న, భూక్యా నాగేంద్రబాబు నాయక్ , బోడ శ్రీను,బానోత్ శంకర్ పాల్గొన్నారు.వేలం పాట చివరకు బోడ శ్రీను 2 కోట్ల 35 లక్షల 70 వేలకు పాట పాడాడు. కానీ ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు వేలంపాట రాకపోవడంతో వేలాన్ని జిల్లా పంచాయతీ అధికారులు వాయిదా వేశారు. మరలా తిరిగి ఈనెల 17 న సంత వేలం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై బి.సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. సంత ఆవరణ చుట్టూ 144 సెక్షన్ అమలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, డి ఎల్ పి ఓ రాంబాబు,ఎంపీడీవో జి.రవీందర్, కామేపల్లి,ఏన్కూరు, తిరుమలాయపాలెం,సింగరేణి మండల పంచాయతీ అధికారులు పి. ప్రభాకర్ రెడ్డి,జీవిఎస్, సూర్యనారాయణ, రవీంద్ర ప్రసాద్,మండల పరిషత్ సూపరింటెండెంట్ టీ. నరేందర్,కొమ్మినేపల్లి పంచాయతీ కార్యదర్శి శంకర్, వివిధ పంచాయితీల కార్యదర్శులు ఫజల్, వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, విజయ్ ,నెహ్రూ,పంచాయతీ సిబ్బంది నాగపూరి వంశీ తదితరులు పాల్గొన్నారు.

### సత్తుపల్లి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

*కొత్తగూడెం టౌన్, మార్చి 13 - ప్రభాతవార్త:* సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో కలిసిన ఐ.ఎన్.టి.యు.సి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్. ఉద్యోగులు పలు సమస్యలపై వివరించారు. అందులో ముఖ్యంగా మాన్ పవర్ సర్దుబాటు చేయాలని , సి.హెచ్.పి లో డస్ట్ నియంత్రణ చేపించాలని మరియు ఈపీ ఆపరేటర్లు సర్వేడ్ ఆఫ్ మిషనరీ వల్ల ఇబ్బంది పడుతున్నామని తెలియజేశారు.నూతనంగా మిషనరీ కొనుగోలు చేయాలని కోరారు. ఐఎన్టీయూసీ నాయకులు పై విషయాలపై జనరల్ మేనేజర్ శాలెం రాజు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తామని తెలియజేశారు. ఐఎన్టీయూసీ యూనియన్ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

### జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు నయీమ్ ఖురేషి

*కొత్తగూడెం టౌన్, మార్చి 13 - ప్రభాతవార్త:* రాష్ట్ర మైనార్టీ నాయకులు ఉర్దూగర్ చైర్మన్ నయీమ్ ఖురేషి జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా జరుపుకునే పండుగ హోలీ అని సుఖం దుఃఖం సంతోషం విచారం అన్ని కలిసిన రంగులే ఈ హోలీ పండుగ అని రాగద్వేశాలకు అతీతంగా అందరిని ఒక చోటుకు చేర్చే పండుగ హోలీ అని నయీమ్ ఖురేషి జిల్లా ప్రజలందరికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

### క్రమశిక్షణ సహనం దాతృత్వాల కలయికే రంజాన్ నెల ఉపవాస లక్ష్యం

*కొత్తగూడెం టౌన్, మార్చి 13 - ప్రభాతవార్త:* భద్రాద్రి కొత్తగూడెం ఇస్లాం మూలస్తంభాములో జకాత్ ముఖ్యమైనది ఉర్దూ ఘర్ ప్రెసిడెంట్ నయీమ్ ఖురేషి మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణ స్థానిక రామ టాకీస్ ఏరియా ఇబదూర్ రెహమాన్ మసీదు నిర్వాహకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని వారు మాట్లాడుతూ క్రమశిక్షణ, సహనం, దాతృత్వాల కలయికే రంజాన్ నెల ఉపవాస లక్ష్యమని ఇస్లాంలో నమాజ్ ఉపవాసం హజ్ ఎంత ముఖ్యమైనవో అలాగే జకాత్ కూడా ఒకటని సంపన్న వర్గాలకు చెందిన ముస్లింలు తమ సంపాదనలో నుండి రెండున్నర శాతం జకత్ చెల్లించటం అవశ్యకమని దీని ద్వారా నిరుపేదలకు చేయూత అందించడం జరుగుతుందని ఎవరైతే కడుపునిండా తిని తన పొరుగువాడు ఆకలితో అలమటించిన పట్టించుకోకుండా ఉంటాడో అతని ముస్లిం కాదని మహమ్మద్ ప్రవక్త (స. అ. సం ) బోధనలు మనకు ఆదర్శమని అన్నారు.

రంజాన్ కు ఇంకో ప్రాముఖ్యత ఉందని రంజాన్ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని రంజాన్ కు దివ్య ఖురాన్ అవతరించిన నెల అని కూడా అంటారన్నారు అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మసీదు నిర్వాహకులు తో పాటు ఎండీ జమాల్, ఫరీద్, ఎండీ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలకు నష్టం చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదు

## -టిఏజిఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం పాల కేంద్రంలో పార్లమెంట్ సమావేశంలో ఎంపీ డి.కే అరుణ మాట్లాడుతూ బోయ వాల్మీకిలను తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ జాబితాలోకి కలపాలని మాట్లాడడం జరిగిందని,దీనికి నిరసనగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం పాల కేంద్రం నందు నిరసన తెలిపి ఎంపీ డి.కే అరుణ దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. అనంతరం పట్టణ అధ్యక్షులు సోయం జోగారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ వాల్మీకి బోయాలను ఎస్టీ జాబితాలో కలపాలని బిజెపి ఎంపీ డీకే అరుణ పార్లమెంట్ సమావేశాల్లో మాట్లాడిన మాటలు వెనుకు తీసుకోవాలని, లేదంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆదివాసీల అందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని, ఖబర్దార్ డీకే అరుణ అని హెచ్చరిక చేశారు. ఇప్పటికే ఉన్న ఆదివాసీల హక్కులు ఉన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి ఉద్యోగ ఉపాధి ఇవ్వక అనేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అట్లాంటిది మళ్లీ ఓ కొత్త కులాలను వాల్మీకి బోయాలను ఎస్టీ జాబితాలో కలిపితే భవిష్యత్తు బిజెపి పార్టీకి ఆ ప్రజాప్రతినిధులకు మనుగడ ఉండదని హెచ్చరించారు, ఎటువంటి తెగ సాంప్రదాయం లేని వారిని కలపడం సరికాదని మేము గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో చేలప కమిషన్ ఏర్పాటు చేసిన అప్పుడు కూడా భద్రాచలం ఐటిడిఎ పరిధిలో ఏర్పాటుచేసిన మీటింగ్ లో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం కలపొద్దని చెల్లప్ప కమిషన్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, ఆనాడు ఆయన మాట్లాడుతూ వాల్మీకి బోయాలను మీ తెగ సాంప్రదాయం ఏంటి అని అడిగినప్పుడు వాళ్లు చెప్పలేని పరిస్థితి నెలకొందని, వారు మాట్లాడుతూ మాకు ఎటువంటి తెగ సాంస్కృతి సాంప్రదాయాలు లేవని మేము అడవికి వెళ్లి వేటాడి అమ్ముకోవడమే మా సంప్రదాయం తెగ గోత్రాలు లాంటివి ఏమీ లేవు అని చెప్పారన్నారు. చెల్లప్ప కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ .. ఎస్టి తెగ అంటేనే సంస్కృతి సాంప్రదాయాలు పండగలు కట్టుబాటులు ఉంటాయి అని మీ వాల్మీకి బోయలకు ఎటువంటి సంస్కృతి సాంప్రదాయాలు ఆచారాలు లేకుంటే మీరు ఎట్లా ఎస్టీ తెగకు చెందుతారని ఆనాడు ఆయన చెప్పారు అట్లాంటిది మళ్లీ ఎంపీ డీకే అరుణ పార్లమెంట్ సమావేశంలో మాట్లాడడం ఆదివాసీలకు తీవ్ర ద్రోహం చేసినట్టేనని విమర్శించారు. ఆదివాసీలందరూ ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని ప్రతి గ్రామంలో డీకే అరుణ దిష్టిబొమ్మలను తగలబెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాచలం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీను, తుష్టి సుబ్బారావు, కుంజా విజయ, రవ్వ సారిక, మడకం జోగారావు, కొర్స రవి,కె. చంద్ర ప్రసాద్, కోడి నాగేంద్ర, ఎస్. దేవరాజ్, మనోజ్ కుమార్, నందకిషోర్, జి. పందు తదితరులు పాల్గొన్నారు.




# నేడు డయల్‌యువర్ ఆర్టీసీ డీఎం



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ప్రజలు, ప్రయాణీకులు ఆర్టీసీ సమస్యలపై మాట్లాడదలచిన వారు ఫోన్ నెంబర్ 9959225960కు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఫోర్ చేయాలని కోరారు.

# దాసోజు శ్రావణ్ ఎమ్మెల్సీ ఎంపిక పట్ల సునీల్ హర్షం



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర శాసనసభ్యుల కోటాలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్‌ను బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించి ఎమ్మెల్సీ గా శాసనమండలిలో అడుగుపెట్టనిచ్చిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు, టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కి భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఆకోజు సునిల్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. కేసీఆర్ బీసీల పట్ల మరోసారి తన ప్రేమను చూపించుకున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కల్పించాల్సిందేనని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

# హోలీ పండుగ శుభాకాంక్షలు

## -ఐటిడిఏ పీవో బీ.రాహుల్



భద్రాలం, ప్రభాతవార్త : ఏజెన్సీ ఏరియా పరిధిలో వివిధ కార్యాలయాలలో పనిచేయుచున్న ఉద్యోగులు, ఆశ్రమ, గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం చతుర్దశి నాడు కాముని దహనం జరిపి, మరుసటి రోజు పాల్గున పౌర్ణమి రోజు హోలీ పండుగను జరుపుకుంటారని, వసంత కాలంలో వాతావరణం చలి నుండి వేడికి మారటం వలన వైరల్ జ్వరం, జలుబు, లాంటి వ్యాధులు ప్రభలుతాయి కాబట్టి కొన్ని ఔషధ మొక్కల నుంచి తయారుచేసిన సహజమైన రంగులు కలిపిన నీటిని చల్లుకోవడం వలన ఈ వ్యాధుల వ్యాప్తి నుండి బయట పడవచ్చనే నమ్మకముతో ఈ పండగ జరుపుకుంటారని, ఈ పండుగ అంటే అందరికీ ఆనందమే కానీ స్వయంకృత అపరాధం వల నఇబ్బందులు కొని తెచ్చుకోకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని, హోలీ ఆడిన తర్వాత కాలువలను, చెరువులను, నదులు, వాగులు, వంకలకు ఎవరు వెళ్ళవద్దని, సరదా మాటు న ప్రమాదం పొంచి ఉందని, తల్లిదండ్రులు పిల్లలను ఈతకు వెళ్ళకుండా నియంత్రణ చేయాలని తెలుపుతూ అలాగే ఆశ్రమ మరియు గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సరదాగా ఓడి ఆడుకున్న తర్వాత ఎవరిని బయటికి పంపకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత హెచ్ఎం వార్డెన్ చూసుకోవాలని తెలుపుతూ, అందరూ సంతోషంగా హోలీ పండుగ జరుపుకోవాలని కోరుతూ మరి ఒకసారి అందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

# ఘనంగా ఎకో ఫ్రెండ్లీ హోళీ సంబరాలు

చర్ల, మార్చి 13, ( ప్రభాతవార్త ) : హోలీ పండుగ సందర్భంగా మండల పరిధిలోని తేగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తు హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వినూత్నంగా పాఠశాల ప్రాంగణంలోని రంగు రంగుల పువ్వుల రెక్కలతో, రంగు పేపర్లను విసిరి హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చర్ల మండల విద్యాశాఖధికారి, హైస్కూల్ ప్రధానోపాధ్యాలు పివి రమణ మాట్లాడుతూ చిన్నారులకు హోలీ శుభాకాంక్షలు తెలియజేసి రసాయనాలు కలిపిన రంగులను వాడే బదులు సహజ సిద్ధమైన పువ్వులు, ఆకులు, పసుపు వంటి వాటితో రంగుల మిశ్రమాలను తయారు చేసి పండుగ జరుపుకోవాలని సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జ్ హెచ్ ఎం తుర్రం జ్యోతి, ఉపాధ్యాయులు జయమ్మ, మంజులవాణి , కళ్యాణి, యాదగిరి, సురేష్ బాబు, పిడి శ్రీను పాల్గొని చిన్నారులు పండుగ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియచేసారు. చిన్నారులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని కృషి చేస్తే జీవితం సప్తవర్ణ శోభితం అవుతుందని ఆకాంక్షించారు.



# దత్తశేషసాయిబాబా వారికి ప్రత్యేక పూజలు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెంలోని శ్రీదత్తశేషసాయిబాబా వారికి గురువారం ప్రత్యేక పూజలు జరిపారు. ఉదయం అర్చకులు సాయిబాబా వారికి సుప్రభాత సేవ, అభిషేకం, అర్చనలు నిర్వహించారు. అనేకమంది భక్తులు పాల్గొని శ్రీస్వామి వారి సేవలో తరించారు. అర్చకులు భక్తుల పేరిట గోత్రనామార్చనలు జరిపి తీర్థప్రసాద వితరణ గావించారు.

# కన్నుల పండుగ అద్భుత వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం



బూర్గం పహాడ్ ,మార్చి 14,ప్రభాతవార్త: నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం హోలీ సందర్భంగా గురువారం కన్నుల పండుగ నిర్వహించారు. గ్రామంలోని హైస్కూల్ ఆవరణలో వేద పండితులు మంత్రోచ్ఛరణతో ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు . అంతకుముందు తెల్ల వారు జాము నుంచి ప్రత్యేక పూజ కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించారు .నేటి సాయంత్రం గ్రామ పురవీధులలో కోలాటం నృత్యాలతో ఉత్సవమూర్తులను ఘనంగా ఊరేగించనున్నారు.

# ఏడీఏలకు ముగిసిన శిక్షణా తరగతులు

చుంచుపల్లి, మార్చి 13 - ప్రభాతవార్త:



చుంచుపల్లి రైతు వేదిక నందు వాలంతరి ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారులకు రెండు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా డైరెక్టర్ ఆఫ్ జనరల్ వాలంటరీ అనిత మాట్లాడుతూ... ఏ ఈ ఓ లు అందరూ కూడా రైతులకు సాయిల్ కన్జర్వేషన్ మరియు నీటిని ఎలా పొదుపు చేస్తూ వ్యవసాయ దిగుబడులు ఎలా సాధించాలని పేర్కొన్నారు. తక్కువ నీటిని వాడి అధిక దిగుబడులను సాధించాలని తెలియజేశారు అదే విధంగా కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం నుండి సైంటిస్ట్ నవీన్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతిరోజు గ్రామాలలో రైతుల పంట పొలాలను గమనిస్తూ అదే విధంగా వారికి తగు సూచనలు చేస్తూ ప్రస్తుతం ఉన్న కొత్త పద్ధతులను రైతుల వద్దకు చేరవేస్తూ వారికి సూచనలు ఇవ్వాలని తెలియజేశారు. అదేవిధంగా ఏవో అన్నపూర్ణ గారు ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయం లోని పద్ధతులు తెలియజేస్తూ రైతులకు రసాయన ఎరువులు తగ్గించి జీవన ఎరువుల ద్వారా భూమి యొక్క సాంద్రతను కాపాడవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి బాబు రావు గారు, వాలంటరీ జెడిఏ గౌరీ గారు ఏ డి ఏ సునీత గారు,ఏవో ,జిల్లాలోని ఏఈఓస్ అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాలపై...

## - వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలి

## - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

కొత్తగూడెం, మార్చి 13 - ప్రభాతవార్త:




గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్‌డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆయన ఆదేశించారు.జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఎం.ఆర్.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, ఎలక్షన్ సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# కొత్తగూడెంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

## - మాజీ మంత్రి వనమా ఆధ్వర్యంలో కేక్ కటింగ్

కొత్తగూడెం టౌన్, మార్చి 13 - ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత జన్మదినం సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించి, బతుకమ్మ పండుగను రాష్ట్రం నలుమూలల వ్యాప్తింపచేసిన ఉక్కు మహిళ ఎమ్మెల్సీ కవిత అని, ఎన్ని అక్రమ కేసులు పెట్టిన వాటిని ఎదుర్కొంటూ ప్రజా సేవ చేస్తున్న ఎమ్మెల్సీ కవితకు మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బుఖ్య సోనా, మాజీ కౌన్సిలర్ రుక్మేందర్ బండారి, అంబుల వేణు, వేముల ప్రసాద్, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, టీబీజీకే నాయకకులు కాపు కృష్ణ, కూసాని వీరభద్రం, మాజీ కోఆప్షన్ సభ్యులు దుడల బుచ్చయ్య, ఆరిఫ్ ఖాన్, మాజీ సర్పంచ్ మోతి, మాజీ ఉపసర్పంచ్ దుర్గేష్, మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ (సంపు ), పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు హుస్సేన్, నవతన్, పూల రవీందర్, బాచి, నిజాం, వినోద్, కరాటే శ్రీనివాస్, అచ్చ నరేందర్, నరకట్ల శేఖర్, పెయింటర్ రాజేష్, సురేందర్, ఆవునూరు చంద్రయ్య, నాగమణి, మునిలా, శివ, జయరాం, పెళ్లి కుమార్, జానీ, శ్యాంసుందర్, దూడల కిరణ్, తుమ్మ వెంకటేశ్వర్లు, శివ, రాజు, నాగబాబు, రామకోటి, భువనగిరి శ్రీకాంత్, మహేష్, కొయ్యడ శీను, బంధుగుల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కవిత జన్మదిన వేడుకలు

కొత్తగూడెం టౌన్, మార్చి 13 - ప్రభాతవార్త:



టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పుట్టినరోజు వేడుకలను టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీకాపు కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య,కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జ్యోతి వృద్ధ ఆశ్రమములో కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ పుట్టినరోజు వేడుకలలో టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం, కొత్తగూడెం తాజా, మాజీ మునిసిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కవితక్క సహకారంతో కెసిఆర్ ఆశీర్వాదంతో సింగరేణి కార్మికులకు ఎన్నో సంక్షేమ హక్కులను సాధించడం జరిగింది. ముఖ్యంగా 2014 ముందు గత ప్రభుత్వాలు యూనియన్లు 2000 సంవత్సరం నుండి మెడికల్ అన్ఫిట్ అయ్యి 3200 మంది పెండింగ్ డిపెండెంట్ ఉద్యోగులు ఉంటే వారందరికీ టిఆర్ఎస్ ప్రభుత్వం కేసిఆర్ గారి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఒకే సంవత్సరంలో అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది. కారుణ్య నియామకం ధ్వారా సుమారు 15000 పై చిలుకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం జరిగింది, ఎక్సటర్నల్ ధ్వారా సుమారు 5 వేల పై చిలుకు ఉద్యోగ అవకాశం కల్పించడం జరిగింది, కార్మికులు ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రుణం తీసుకుంటే దానిపై వడ్డీ తిరిగి ఇప్పించడం జరిగింది. కార్మికుల తల్లి తండ్రులకు కార్పొరేట్ వైద్యం కలిపించడం జరిగింది, కాపు సీతా లక్ష్మి గారు మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ రావడానికి అనేక పోరాటాలు చేసిన ఘనత శ్రీమతి కల్వకుంట్ల కవిత గారిని ఢిల్లీ వరకు వెళ్లి ధర్నా చేసి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడం జరిగిందని బీసీలకు ఎడ్యుకేషనల్ ఉద్యోగ అవకాశాలు స్థానిక సంస్థల్లో 46 తో మూడు బిల్లులు పెట్టాలని పోరాటం చేయడం జరుగుతుందని ఈ బిల్లుల సాధించుట కొరకు అందరూ కవితక్కకు సపోర్ట్ గా ఉండాలని మహిళలందరిని కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అశోక్, తిరుపతి, శివకుమార్, ఫిట్ సెక్రటరీ సూర్యనారాయణ, కరాటే శ్రీనివాస్, బాబ్ జానీ,శ్రీకాంత్, పూర్ణ, అశోక్ వేణు గోపాల్, రుక్మంగాధర్ రావు, సుందర్,అరుణ్, జై రామ్, జెన్నీ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ముగిసిన ఎస్అండ్‌పీసీ శిక్షణా తరగతులు

కొత్తగూడెం, మార్చి 13 - ప్రభాతవార్త:



నాలుగు రోజుల పాటు జరిగిన 49వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రైనింగ్ అధికారి యం.డి.జాకీర్ హుస్సేన్ హాజరై సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని, ఈ నాలుగు రోజుల శిక్షణా కాలంలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కలిగించడం జరిగినదని తెలిపారు. ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితం లోనే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఉపయోగకరమైనదని, ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు వద్ద, చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుందని అన్నారు. యస్ అండ్ పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్అండ్‌పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. అనంతరం 49వ బ్యాచ్ యస్ పిసి సెక్యూరిటీ సిబ్బంది ట్రైనింగ్ అధికారి గారి చేతుల మీదుగా శ్రీజ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు నిత్యావసర వస్తువులు వితరణ గావించారు. ఉత్తమ ట్రైనీ లుగా ఎంపిక కాబడిన ఏ. మల్లికార్జున్, బొటుకు శ్రీనివాసరావు గార్లకు బహుమతి ప్రదానం గావించారు. ఈ కార్యక్రమంలో డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, జి. భాస్కర్ రెడ్డి, జమేదార్, ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాలోత్ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు

లక్ష్మీదేవిపల్లి, మార్చి 13 - ప్రభాతవార్త:

ప్రకృతి పండగ హోలీ అందరి జీవితాల్లో సంతోషాన్ని తీసుకురావాలని బీజేపీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఆకాంక్షించారు. గురువారం లక్ష్మీదేవిపల్లి మండలం లాలు తండ గ్రామంలో మాలోత్ గాంధీ నాయక్ ఆధ్వరంలో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. పార్టీ కార్యకర్తలు, ప్రజలు చిన్నారులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ... ప్రజలందరికీ హోలి పండగ శుభాకాంక్షలు తెలిపారు. లాలు తండాలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ ఏడాది హోలి వేడుకలు ప్రజలు, పార్టీ కార్యకర్తల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ మహాలక్ష్మీ, వాంకుడోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# పిఎంశ్రీ ఎంపిపిఎస్ స్కూల్‌లో మొదటి యానివర్స్ డే వేడుకలు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి ఎం.సత్యనారాయణ**

చంద్రుగొండ ప్రభాతవార్త:



పీఎం శ్రీ . ఎంపిపిఎస్ పాఠశాలలో గురువారం ప్రవేట్ పాఠశాలలా కు దీటుగా మొదటి యానివర్సరీడే వేడుకలు. ఆ పాఠశాల హెచ్‌ఎం జి సత్యవతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు వివరాల్లోకి వెళితే చంద్రుగొండ మండలం అయ్యన్న పాలెంలో పీఎం శ్రీ . ఎం పి పి ఎస్ ప్రభుత్వ పాఠశాలలో మొదటి యానివర్స్ డే వేడుకలు మండల విద్యాశాఖ అధికారి ఎం సత్యనారాయణ ప్రారంభించినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మొట్టమొదటిసారి గా జరుగుతున్న కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన పాఠశాల హెచ్‌ఎం సత్యవతికి వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నఅన్నారు ఈ పాఠశాల మండలంలోని కాదు జిల్లాలోనే ఎంతో ప్రముఖ్యమైనది . ఈ పాఠశాలను చూస్తే క్రమశిక్షణ. పాఠశాల ఆవరణం పరిశుభ్రత విద్యార్థులకు విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధ విద్యార్థుల్లో దాగి ఉన్న చదువుని వెలికి తీసే అందుకు విద్యార్థులకు చదువులో పోటీ తత్వం నేర్పి బహుమతులు బహూకరిస్తున్న తీరును చూస్తే ఈ పాఠశాల క్రమశిక్షణ ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు విద్యార్థుల్లో దాగి ఉన్న చదువుని గుర్తించే దిశగా విద్యార్థులతో ఉపాధ్యాయులు మమేకమై హాజరు శాతంతో పాటు వందమంది విద్యార్థులు తగ్గకుండా కంటిన్యూగా మూడు సంవత్సరాలు. పాటు ఆ ఉపాధ్యాయుల పోరాట కష్టమే ఈరోజు జరుగుతున్న మొదటి యానివర్స్ డే వేడుకలు . అన్నారు ఉపాధ్యాయుల కష్టాన్ని గుర్తించి విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపించి ఉపాధ్యాయులకు సహకరించాలని సూచించారు అలా మీ పిల్లలని పాఠశాలకు క్రమం తప్పకుండా పంపించడంతో ఈ పాఠశాలకు జిల్లాలోనే మొదటి ఫేసులోనే మొట్టమొదటసారిగా ప్రధానమంత్రి ప్రవేశపెట్టి న పీఎం శ్రీ రైజింగ్ ఫర్ స్కూల్ ఈ పాఠశాలకు వచ్చింది అన్నారు ఇలాంటి కార్యక్రమానికి నన్ను పిలవడం ఎంతో సంతోషిస్తున్న అన్నారు చిన్నారుల తో చేయించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తిని సాటుకునేలా సమాజనికి కావలసిన మెసేజ్ ని సస్కృతిక కార్యక్రమాల ద్వారా అందించడం అది చిన్న పిల్లలతో చేయించడం తోపిల్లల తల్లిదండ్రుల ముఖములో ఆనందాన్ని వారి కళ్ళలో ఆనంద భాష్పాలని నింపాయి అన్నారు అదేవిధంగా ఆ స్కూల్ హెచ్‌ఎం సత్యవతి మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాలోనే ఉమ్మడి మండలంలో పీఎం శ్రీ అనగా ప్రధానమంత్రి రైజింగ్ స్కూల్ మంజూరు మొదటి ఫేసులో చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం ఎం పి పి ఎస్ పాఠశాలను ఎంపిక చేసినారు అన్నారు ఈ పాఠశాలను ఎంపిక చేసే దానిలో సంబంధిత అధికారులు ఆ పాఠశాల మూడు సంవత్సరాల హాజరు శాతం మరియు 100 మంది విద్యార్థులు తగ్గకుండా ఉండేలా విద్యను బోధించాలి అదేవిధంగా ఆ పాఠశాల ఆవరణం పరిశుభ్రత మరికొన్ని వసత లు పరీక్షించిన జిల్లా విద్యాశాఖ తో పాటు మరి కొందరు అధికారులు పరిశీలించిన తర్వాతనే ఈ పాఠశాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు అదే విధంగా రెండవ ఫేసులో జిల్లాలోని మరికొన్ని పాఠశాలలో ఎంపిక చేసినట్లు తెలిపారు ప్రధానమంత్రి రైజింగ్ స్కూల్ రావడానికి నాతోటి ఉపాధ్యాయ బృందం కష్టం ఎంత ఉందన్నారు అందరూ కృషి వల్లనే మొదటి సంవత్సరం పూర్తి చేసుకుని రెండో సంవత్సరంలోనికి వెళ్లడంతో మొదటి యానివర్స్ డే వేడుకలు జరుపుకున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి ఎండి వజీద్ మద్దుకూరు పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు ఎల్ ఎఫ్ ఎల్ శ్రీరాములు స్కూల్ ఇబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# జానపద కళాకారుల సంఘం జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..

పాల్వంచ టౌన్, మార్చి 13 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెంలోని ప్రకృతి ఆశ్రమంలో సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా షేక్ గద్దర్ పాషా, ప్రధాన కార్యదర్శిగా డప్పు జానకిరామ్, గౌరవ సలహాదారులుగా మోదుగు జోగారావు, కొండలరావు, ఉపాధ్యక్షులుగా శంకర్ నాయక్, మహిళా ప్రతినిధి మణుగూరు జ్యోతి, సహాయ కార్యదర్శి మెంతెన కొండలరావు, కోశాధికారి షేక్ కాసిం, ఉపాధ్యక్షులుగా ఎం.డి. ముర్తూజ, సంయుక్త కార్యదర్శి కాటూరి రాము, వీరా జయమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లమంగ, ప్రచార కార్యదర్శి కనకం కొమరయ్య,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముందుగా జానపద అమరవీరులకు మౌనం పాటించారు. రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి అధ్యక్ష వహించగా, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వంగ శ్రీనివాస్ గౌడ్, సుంచు లింగయ్య ముఖ్య అతిథులుగా ఒకే అతిథులుగా పాల్గొని నూతన కమిటీని ప్రకటించడం జరిగింది.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన కొత్వాల

పాల్వంచ టౌన్, మార్చి 13 - ప్రభాతవార్త:



పాల్వంచ మండలంలో పలు ప్రాంతాల్లో గురువారం రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు విస్తృతంగా పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శించారు. పాల్వంచ మండలం పరిధిలోని దంతెలబోర ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ నాయకులతో మాట్లాడి, ఆ ప్రాంత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి కాంగ్రెస్ నాయకులు కోలేటి రాంబాబు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆయనను, కుటుంబ సభ్యులను పరామర్శించారు.బంద్రుగొండలో ఇటీవల ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మరణించిన నిమ్మల ప్రసాద దశదిన కర్మల సందర్భంగా కొత్వాల పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్ బర్ల వెంకటరమణ, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు, వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, పిలకా రమేష్, పైడిపల్లి మహేష్, పులి సత్యనారాయణ, కోలేటి రాంబాబు, బర్ల వెంకటేశ్వర్లు, కోలేటి ఆదిలక్ష్మి, వంగుర వెంకటేశ్వర్లు, బొంగిర శ్రీనివాస్, ప్రియాంక, తులసిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బిటిపిఎస్ సిఈ బిచ్చన్న

పినపాక ప్రభాతవార్త:



మండల పరిధిలోని బొమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన కొమరం లాస్యశ్రీ ఇటీవలే తల్లి తండ్రిని కోల్పోయి అనాథగా మారింది, ఈ సందర్భంలో లాస్యశ్రీ చనిపోయిన తల్లిదండ్రులకు కర్మకాండలో నిర్వహించడం సైతం ఆర్థికంగా ఇబ్బంది పడటన్ని సోషల్ మీడియా లో తెలుసుకున్న బీటీపీఎస్ సి ఈ బిచ్చన్న, ఉద్యోగులు బాసటగా నిలుస్తూ చిన్నారి లాస్యశ్రీ పదివేల రూపాయలు ఆర్థిక సాయంతో పాటు తన భవిష్యత్ లో చదువుకు వైద్యం కు అయ్యే ఖర్చు ఉద్యోగులు భరించనున్నట్లు ప్రకటించారు. ఉద్యోగుల ఔదార్యాన్ని సీ ఈ బిచ్చన్న అభినందించి,లాస్యశ్రీ కి అండగా ఉంటామని అయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీ టీ పీ ఎస్ డీ ఈ సత్యనారాయణ,సేఫ్టీ డీ ఈ ఆనంద్ ప్రసాద్, ఏ డీ సత్యనారాయణమూర్తిబి టి పి ఎస్ ఆదివాసి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తాటి వెంకటేశ్వర్లు, ఉద్యోగులు ఆరిఫ్, సభా,అల్తాఫ్,ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.




# పాల్వంచ త్రివేణి పాఠశాలలో ముందస్తు హోలీ వేడుకలు...

పాల్వంచ టౌన్, మార్చి 13 - ప్రభాతవార్త:




స్థానిక పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్‌లో గల త్రివేణి పాఠశాలలో ముందస్తు హోలీ పర్వదినాన్ని అత్యంత ఉత్సహంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ జి. నేతాజీ గారి నేతృత్వంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలిసి ఈ వేడుకలు కొనసాగించారు . వసంత ఋతువులో ప్రకృతి పులకరించే వర్ణశోభిత పర్వదినమే ఈ హోలీ పండుగ. అందరి జీవితాలలో వసంత రంగులు పూయాలని, పిల్లలకు ప్రకృతి పట్ల అవగాహన కల్పించే విదంగా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు , సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ, పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మరియు ఇతర సిబ్బందికి హోలీ శుభాకాంక్షలు తెలియజేయగా ఈ కార్యక్రమంలో పాఠశాల కిడ్స్ ఇంచార్జ జి. కవిత, క్యాంపస్ ఇంచార్జ సి యచ్ సురేష్ పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కవిత జన్మదిన వేడుకలు

పాల్వంచ టౌన్, మార్చి 13 - ప్రభాతవార్త:



టిఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు సింధు తపస్వి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన సందర్భంగా అంతర్జాతీయ క్రీడాకారిణి టిఆర్ఎస్ మహిళా నాయకురాలు సింధు తపస్వి ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణంలో వృద్ధుల, అనాధ శరణాలయంలో కవిత పుట్టినరోజు జరపడం జరిగింది. ఈ వేడుకలకి వనమా రాఘవేంద్రరావు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసిన అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరావు, టౌన్ ప్రెసిడెంట్ రాజు గౌడ్, మండల రూరల్ అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి, యువజన నాయకులు అఖిల్ మహర్షి బి ఆర్ ఎస్ వి టౌన్ ప్రెసిడెంట్ జూపల్లి దుర్గాప్రసాద్, మధు యాదవ్, యశ్వంత్, ఖాదర్ బాబా తదితరులు పాల్గొన్నారు



# హోలీ పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- ఖమ్మం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు**

బోనకల్, ప్రభాతవార్త :



హోలీ సందర్భంగా బోనకల్ పోలీస్ పరిధిలో పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలులో వుంటాయని స్థానిక ఎస్ఐ కే మధుబాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. హోలీ పండుగ వేడులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని..రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, వాహనాలపై గుంపులు.. గుంపులుగా తిరుగుతూ..పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, వాహనలపై వెళ్లేవారి పైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మార్చి 14 న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అంక్షాలు అమలులో వుంటాయని తెలిపారు , పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

**- మద్యం దుకాణాలు, బార్లు బంద్..**

హోలీ పండుగ సందర్భంగా ఈనెల 14 న (శుక్రవారం) మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలు జారీ చేశారు. కమిషనరేట్ పరిధిలోని కల్లు దుకాణాలు, వైన్ షాపులు.శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## భరత్ విద్యాసంస్థల్లో ఘనంగా హోలీ వేడుకలు

మధిరరూరల్, మార్చి 13, ప్రభాతవార్త:



మధిరలోని భరత్ కిడ్స్ అండ్ టెక్నో స్కూల్లో గురువారం హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి, హెడ్‌మాస్టర్స్ జింకల కోటేశ్వరరావు, టి.ఉమ, ఐఐటీ డీన్ కటికల రవీందర్‌రెడ్డి, బెల్లంకొండ స్రవంతి, ధనుష్య, ప్రశాంతి, లావణ్య పాల్గొన్నారు.

## గ్రూప్-2 ఉద్యోగం సాధించిన సుధాకర్‌రావు

మధిరరూరల్, మార్చి 13, ప్రభాతవార్త:



మధిర మండల పరిధిలోని దేశినేనిపాలెం గ్రామానికి చెందిన మందలపు సుధాకర్‌రావు ఇటీవల విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో 397మార్కులతో రాష్ట్రస్థాయిలో 74వ ర్యాంకు సాధించాడు. ప్రస్తుతం సుధాకర్‌రావు ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్‌లో వార్డు అధికారిగా విధులు నిర్వహిస్తున్నాడు. తల్లిదండ్రుల కష్టం, స్నేహితుల ప్రోత్సాహంతోనే తాను గ్రూపు-2 ఉద్యోగం సాధించినట్లు సుధాకర్‌రావు తెలిపారు. సుధాకర్‌రావు గ్రూప్-2 ఉద్యోగం సాధించటం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## పాఠశాల అభివృద్ధికి రూ.2.50లక్షల విరాళం

మధిరరూరల్, మార్చి 13, ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాయపట్నం యూపీఎస్ పాఠశాల అభివృద్ధికి తేళ్ల సుకమోటో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.2.50లక్షల విరాళాన్ని అందజేశారు. గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి రూ.250లక్షల చెక్కును ఫౌండేషన్ తరపున తేళ్ల సత్యనారాయణ అందించారు. పాఠశాల ప్రహారీగోడకు ఫెన్సింగ్, గ్రిల్స్ ఏర్పాటుకు ఈ విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు.

## శేషగిరిరావు కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ స్టేట్ కోఆర్డినేటర్

మధిరరూరల్, మార్చి 13, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అల్లీనగరం గ్రామానికి చెందిన వాసిరెడ్డి శేషగిరిరావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. టీపీసీసీ స్టేట్ కోఆర్డినేటర్ జెట్టి కుసుమకుమార్ గురువారం శేషగిరిరావు కుటుంబాన్ని పరామర్శించారు. శేషగిరిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు భానుప్రసాద్, వాసిరెడ్డి నరేష్, శ్రీనివాస్, జంగా శ్రీనివాసరావు, న్యాయవాది సుబ్బారావు పాల్గొన్నారు.

## శ్రమదానంతో గ్రామపంచాయతీలలో ఇంకుడు గుంతలు

**- ఎంపిడివో సునీల్ కుమార్**

పినపాక ప్రభాత వార్త, మర్చి 13:




నీరు వృథా కాకుండా భావితరాలకు అందించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపిడివో సునీల్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన పలు శాఖల అధికారులు కలిసి 23 గ్రామపంచాయతీలలో శ్రమదానంతో పాఠశాలల్లో ఇంకుడు గుంతలను నిర్మించారు.అనంతరం అయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్ఫూర్తితో జలసంచయ్ జన్ భగీదారి క్యాచ్ ది రైన్ అమలులో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో ఇంకుడు గుంతలను ఎంపీడీవో సునీల్ కుమార్,ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, ఏపీవో వీరభద్రస్వామి, ఇతర శాఖల ఉద్యోగులు,మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా శ్రమదానం చేసి నిర్మించారు.గ్రామాలలో దానికి ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేయడమే కాకుండా ఇంకుడు గుంతలను తవ్వించే కార్యక్రమాలు సైతం చేపట్టేలా చేస్తామన్నారు. మండల అధికారులు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా స్థానిక యువకులతో మమేకపై నిర్మాణ పనులు చేపట్టారు. ఇంకుడు గుంతల నిర్మాణాల్లో అగ్రస్థానంలో పినపాక మండలం ఉండాలని పేర్కొన్నారు.ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల వృద్ధి పెరుగుతుందని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.




## వైద్యుడు లేని వైద్యశాల

బోనకల్, ప్రభాతవార్త :





మండల కేంద్రంలో గల ఆయుర్వేదిక్ వైద్యశాల నందు వైద్యులు లేకపోవడంతో అక్కడికి వచ్చిన రోగులు నిరాశతో వెను తిరిగి వెళుతున్నారు. అక్కడ పనిచేసే ఫార్మర్సిస్ట్ పద్మావతిని కోర్స్ కంప్లీట్ చేయాలి అంతకు ముందు ఇచ్చిన మందులు ఇవ్వమని అడిగితే మందులు లేవని చెబుతున్నారు. ఈ విషయంపై ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ ఆరా తీయగా అక్కడ పనిచేసే వైద్యులు రాంప్రసాద్ 317 జీవో ప్రకారం తన సొంత జిల్లా అయిన సూర్యాపేటకు బదిలీ కావడం జరిగిందని. ప్రస్తుతం ఈ పోస్ట్ ఖాళీగా ఉందని నూతన వైద్యులు పర్మినెంట్గా ఇక్కడకు వచ్చేవరకు ఖమ్మం యునాని హాస్పటల్ వైద్యులు సుధాకర్ ని ఇక్కడ ఇన్చార్జిగా నియమించినట్లు తెలియ వచ్చింది. కనీసం మందుల సరఫరా కూడా లేకపోవడం చాలా బాధాకరం. ఇలా ఎందుకు జరిగిందని ఫార్మసిస్ట్ ని ప్రశ్నించగా మేము ఆర్ డి డి( రివిజినల్ డిప్యూటీ డైరెక్టర్ ) ప్రమీల దేవి ని మందులు పంపమని అడిగితే స్థానిక వైద్యుడు లేకుండా మందులు పంపటం కుదరదని చెప్పినట్లు తెలియజేశారు. ఈ హాస్పిటల్ లో ముఖ్యంగా అవసరమైన మెడిసిన్ లేకపోవడం చాలా బాధాకరం స్థానికంగా ఈ హాస్పిటల్ పరిధిలో చాలామంది చర్మ వ్యాధితో బాధపడుతున్నారు దీనికి సంబంధించిన మెడిసిన్ ఇక్కడ దొరకటం లేదు. ఉన్న మెడిసిన్ కూడా అయిపోవచ్చే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఒక ఫార్మసిస్ట్ పద్మావతి మరియు మేల్ నర్సింగ్ అలీ మియా ఇక్కడ పనిచేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఇక్కడికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందేలా చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మార్పీఎస్ మూడో రోజు రిలే నిరసన దీక్షలు..

బోనకల్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బలవంతపు నరసింహారావు మాదిగ అధ్యక్షతన జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకి చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం అయ్యేవరకు వివిధ పోటీ పరీక్ష ఫలితాలు నిలిపివేయాలని గ్రూపు1 గ్రూప్2 గ్రూప్3 లతో పాటు ఏ ఒక్క ఉద్యోగం నియమకాలను భర్తీ చేయరాదని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో ఎంఎస్పి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ, ఖమ్మం జిల్లా నాయకులు తాటికొండ వెంకటరత్నం మాదిగ, మండల ఎంఎస్పి బోనకల్ మండల అధ్యక్షులు తోటపల్లి చిన్న సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మాగి ముఖేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మంద అశోక్ మాదిగ మర్రి కంటి గంగాధర్ మాదిగ,ఎం ఎస్ పి బోనకల్ మండలం మాజీ అధ్యక్షులు కంచర్ల ప్రభాకర్ రావు మాదిగ, ఎమ్మార్పీఎస్ బోనకల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లూరి ప్రకాశం మాదిగ, ఎం ఎస్ పి మండల ఉపాధ్యక్షులు మర్రి కరణం మాదిగ, కోట కొండలరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలను గౌరవిస్తూ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలి

**-మన ఇళ్ళల్లో అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను పెంచాలి**

**-మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి**

**-అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, మార్చి 13, ప్రభాత వార్త :**



మహిళలను గౌరవిస్తూ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీ తో కలిసి పాల్గొన్నారు. మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో మహిళా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది అద్భుత పని తీరు కనబరుస్తున్నారని తెలిపారు. సమాజంలో కొంత మంది అమ్మాయిల పట్ల వివక్ష చూపడం మంచిది కాదని అన్నారు.ప్రస్తుత సమాజంలో మహిళలను సమానంగా చూడాలని, మహిళలను పూజించడం పేరుతో ఆర్థిక, వివిధ సామాజిక అంశాలకు దూరం పెట్టడం జరుగుతున్నదని, పూజిస్తాం కాని హక్కులు ఇవ్వం అనేది మంచి ఫలితాలు అందించదని కలెక్టర్ తెలిపారు.ఇంటిలో అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను పెంచాలని, విద్య, కెరీర్, ఆస్తి వంటి పలు అంశాలలో సమాన అవకాశాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. క్రీడలు, పోలీస్, ఆర్మీ, వైద్యం వంటి వివిధ రంగాల్లో కూడా మహిళలు రాణించాలని అన్నారు. మహిళల్లో ఆర్థిక అక్షరాస్యత



పెంచాలని, కూతుర్లకు ఎటువంటి నిబంధనలు పెట్టవద్దని, పూర్తి స్థాయిలో చదివించాలని, వివాహాలకు తొందర పెట్టవద్దని అన్నారు.కుటుంబంలో భార్య, భర్త సమానమని, ఇద్దరు కలిసి ఇంటి బాధ్యతలు, పనులు పంచుకోవాలని అన్నారు. మహిళలు సొంత అస్థిత్వం పొందాలని కలెక్టర్ కోరారు. తన అమ్మమ్మకు చిన్నతనంలో పెళ్ళి జరిగిందని, పెళ్ళి తరువాత చదువుకొని పీ.హెచ్.డి. వరకు చదివారని, ఆమె చూపిన బాటలో నడిచి తమ కుటుంబం మంచి స్థాయి చేరుకుందని అన్నారు.పురుషులు తమ కోసం మాత్రం ఆలోచిస్తారని, మహిళలు అందరి బాగోగుల గురించి ఆలోచించడం జరుగుతుందని అన్నారు. కలెక్టరేట్ లోని మహిళా ఉద్యోగులందరూ ఎక్కడైనా తమ పరిసరాలలో ఆడ పిల్ల పుడితే వెంటనే స్వీట్ బాక్స్ తో వెళ్ళి వేడుకలు జరపాలని అన్నారు. వేలాది సంవత్సరాల నుండి వచ్చే తప్పుడు ఆలోచనలలో మార్పు తీసుకొని రావడానికి మనమంతా మనవంతుగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కళావతి బాయి మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ సూచనల మేరకు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఇందిరా గాంధీ, మథర్ థెరిస్సా, కిరణ్ బేడీ వంటి మహనీయులు ఆదర్శంగా తీసుకుని సమాజ శ్రేయస్సుకు మనమంతా పాటు పడాలని అన్నారు. వైద్య శాఖ తరపున మాతృ మరణాలను తగ్గించేందుకు సంక్షేమ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బేటి బచావో, బేటి పడావో పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం బాల సదనం చిన్నారులు, టి.జి.ఎస్.ఆర్.డబ్ల్యూ.ఎస్. డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.మహిళా దినోత్సవం సందర్భంగా బిసి సంక్షేమ అధికారి జ్యోతి, ఉపాధి కల్పన అధికారి మాధవి, చైల్డ్ వెల్ఫేర్ కమిటి చైర్ పర్సన్ భారతి, కార్యక్రమానికి విచ్చేసిన మహిళలు తమ అభిప్రాయాలను తెలిపారు. జిల్లా కలెక్టర్ మహిళల గురించి ఆలోచించి కలెక్టరేట్ లో అన్ని సౌకర్యాలు కల్పించి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించారని, ఆడ పిల్లలను, మహిళలను గౌరవించే వ్యక్తి కలెక్టర్ గా రావడం ఎంతోసంతోషకరమని తెలిపారు. మహిళలను పురుషులతో సమానంగా చూసినప్పుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు.2024 లో 10/10 జి.పి.ఏ. సాధించిన పదవ తరగతి, ఇంటర్, వివిధ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన, ఎన్.సి.సి. విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు, మెమోంటో లను డి.ఆర్.ఓ. పద్మశ్రీ అందజేశారు. అనంతరం మహిళా ఉద్యోగినులను డి.ఆర్.ఓ. ప్రశంసా పత్రం, మెమెంటో అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే.రామ్ గోపాల్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, డిసిపియూ విష్ణు వందన, డిఎంసీ డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమీన్, మహిళా ఉద్యోగులు, మహిళలు, బాల సదనం పిల్లలు, డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థినులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గురు మంత్రులు, సీఎండితో చర్చించినిర్ణయం తీసుకుంటాం

**-కిష్టారం బాధితులతో సింగరేణి డైరెక్టర్**

**సత్తుపల్లి మార్చి 13 ప్రభాత వార్త**

సత్తుపల్లి మండలంలోని జలగం వెంగళరావు కిష్టారం ఓపెన్ కాస్ట్ గనులనుండి ఉత్పత్తి అవుతున్న బొగ్గు రైలు ద్వారా రవాణా చేయడానికి ఏర్పాటు చేసిన శైలు బంకర్ వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని గత 30 రోజుల నుంచి నిరాహార దీక్షలు చేస్తున్న కిష్టారం బాధితులకు సింగరేణి డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సైలో బంకర్ సమీపంలో కిష్టారం అంబేద్కర్ నగర్ బీసీ కాలనీకి చెందిన బాధితులు గత 30 రోజుల నుండి టెంట్ వేసుకొని శైలో బంకర్ వళ్ళ పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని నిరాహార దీక్షలు చేస్తున్నారు ఇట్టి దీక్ష శిబిరం వద్దకు గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు లతో సింగరేణి డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్



) సందర్శించి బాధితులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పై గ్రామానికి చెందిన బాధితులు సైలో బంకర్ ప్రభావం వల్ల పడుతున్న ఇబ్బందులను జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు అయిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సింగరేణి సీఎం డి బలరాం నాయక్ లతో చర్చించి విధాన పరమైన నిర్ణయాలు తీసుకుంటామని మీరు నిరాహార దీక్షల విరమించాలని బాధితులను డైరెక్టర్ వెంకటేశ్వర్లు కోరారు. చాలా రోజుల నుంచి కూలీ నాలి చేసుకొనేటటువంటి వారు వాటిని అన్నిటినీ మానుకొని నిరాహార దీక్షలు చేస్తున్నందుకు మీ సమస్యను తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని మీరు నిరాహార దీక్షలు విరమించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ బాధితులను కోరారు. సింగరేణి యాజమాన్యం వారు ఇచ్చిన మాట తప్పితే తాము కూడా మీ వెంటే నిరాహార దీక్షలో కూర్చుంటానని డాక్టర్ మట్టా దయానంద్ ఈ సందర్భంగా బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎం సెక్యూరిటీ లక్ష్మీనారాయణ ఎస్ ఓ టు జిఎం కోటిరెడ్డి ఏజీఎం సివిల్ రామకృష్ణ ఏరియా ఇంజనీర్ సూర్యనారాయణ రాజు జె.వి.ఆర్ కిష్టారం ప్రాజెక్టు అధికారులు ఎన్ వి ఆర్ ప్రహ్లాదు ఎంవి నరసింహారావు అధికారులు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.



# భద్రాద్రి దేవస్థానంలో వైభవంగా డోలోత్సవానికి అంకురార్పణ

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో గురువారం సాయంత్రం డోలోత్సవానికి, వసంతోత్సవానికి అంకురార్పణ కార్యక్రమం అర్చకస్వాములు వైభవంగా నిర్వహించారు. పవిత్ర గోదావరి నది నుంచి అర్చకస్వాములు తీర్థబిందెలో గోదావరి జలాలను మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రల నడుమ తీసుకుని వచ్చారు. అనంతరం అంకురార్పణ క్రతువును వైభవంగా నిర్వహించారు. శుక్రవారం హోలీ పౌర్ణమిని పురస్కరించుకుని భద్రాద్రి రామయ్యకు డోలోత్సవం, వసంతోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.ఈ క్రమంలో సహస్రధారతో ప్రత్యేక స్నపనం నిర్వహించనున్నారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన ఊయలలో ఆశీనులను చేసి డోలోత్సవం నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా శ్రీసీతారామచంద్రస్వామి వారి నవమి కళ్యాణ తలంబ్రాల తయారీకు శుక్రవారం దేవస్థానం అధికారులు శ్రీకారం చుట్టనున్నారు. ఇందుకు గాను మిథిలా స్టేడియంలో ఏర్పాట్లు గావించారు. మొత్తం 300ల క్వింటాళ్ల కళ్యాణ తలంబ్రాలను సిద్ధం చేయనుండగా తొలిరోజు 25 క్వింటాళ్ల తలంబ్రాలను తయారు చేయనున్నట్లు దేవస్థాన అధికారులు తెలిపారు.



# వీరభద్రునికి మోదుగ పూలతో పుష్పార్చన

**-నేటితో ముగిసిన తేగడ మహా శివరాత్రి ఉత్సవాలు**

**-భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి వారికి విశేష పూజలు**

**చర్ల, మార్చి 13,( ప్రభాతవార్త ):**



చర్ల మండలంలోని తేగడ గ్రామంలో వెలసిన శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు నేటితో ఘనంగా ముగిశాయి. మహా శివరాత్రి జరిగిన 16వ రోజు భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి వారికి మోదుగ పూలతో విశేష పుష్పాభిషేకం జరిగింది. ముందుగా మహా గణపతి పూజ సుబ్రహ్మణ్య ఆరాధన వీరేశ్వర స్వామికి విశేష రుద్రాభిషేక ఘనంగా జరిగింది. అనంతరం వేలాది మోదుగ పువ్వులతో విశేషముగా స్వామి అమ్మవార్లకు సహస్ర నామ బీజాక్షర సహితహముగా పుష్పార్చన మహా నివేదన నీరాజన మంత్ర పుష్పముతో పురాతన మూర్తికి ఉద్వాసన జరిగింది.ఆలయ నిర్వాహకులు యల్లమందల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు భానుప్రకాష్ వైదిక క్రియ నిర్వహించారు ఈ పూజా కార్యక్రమములో యల్లమందల శివప్రతాప్ చిట్టిబాబు, జగదీష్, రోహిత్, ముకేష్ నాగవేణి సౌమ్య పేకేటి మాధురి సాయిశ్రుతి దినసరపు దమయంతి ఆళ్ళ పద్మ లోకనాదం సావిత్రి మేడిచర్ల సత్యనారాయణ తదితర భక్త బృందం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మోదుగ పూలను సేకరించి ఇచ్చిన వీరభద్ర భక్తులకు మహా శివరాత్రి బాగా జరుగుటకు కారణం అయిన మహనీయ భక్తులకు ఆలయ అర్చక నిర్వాహకులు యల్లమందల శ్రావణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీరామనవమికు భద్రాద్రి దేవస్థానం ముస్తాబు పనులకై టెండర్లు ఖరారు

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీ నుంచి వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ తరుణంలో దేవస్థానం ముస్తాబు పనులకు దేవస్థాన యంత్రాంగం గుత్తేదారుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానించగా గురువారం వేలంపాట నిర్వహించారు. మొత్తం పనులకు గాను రూ.1,41,19,767ల అంచనాతో గుత్తేదారులను ఆహ్వానించగా రూ.1,18,64,469లతో వేలంపాటను మొదలు పెట్టారు. రూ.97,62,119.31లకు సంబంధిత గుత్తేదారులు తక్కువకు పాటుకుని టెండర్‌లను దక్కించుకున్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

**మార్చి 26న ఢిల్లీలో ధూంధాం**
**విలేకరుల సమావేశంలో డాక్టర్ జేరిపోతుల పరశురామ్**




ఖమ్మం మార్చి 13, ప్రభాతవార్త

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డా బి ఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్ల పై ముద్రించాలని డిమాండ్ చేస్తూ మార్చి 26న ఢిల్లీలో వందలాది కళాకారులతో జరగనున్న " ధూం దాం " కార్యక్రమానికి పెద్ద ఎత్తున కవులు కళాకారులు ప్రజలు తరలి రావాలని కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా జేరిపోతుల పరశురామ్ పిలుపు నిచ్చారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరుశురాం మాట్లాడుతూ... న్యాయమైన డిమాండ్ లక్ష్యసాధనకు సంపూర్ణ మద్దతుగా ఎంపీలు,రాజ్యసభ సభ్యులు రాజకీయ పార్టీల అధ్యక్షులు ప్రజలు ప్రజాస్వామిక వాదులు రాబోతున్నారని తెలిపారు. 1921 లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు "రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం" అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యాంగ్ కమిషన్, రాయల్ కమిషన్, బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల 1927 ఏర్పడిన సైమన్ కమిషన్ ఇది వాస్తవాన్ని గ్రహించి 1935 ఏప్రిల్ 1న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడింది అంటే అది అంబేద్కర్ కృషి వల్ల నాడు అంబేద్కర్ లేకుంటే నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదని, ఆ మహనీయుని ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించడం లేదు అంటే ఆయన విస్మరించడమే చరిత్రను వక్రీకరించడమే అవుతుందని,అంబేద్కర్ త్యాగాలను వారి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేస్తున్న పాలకులు అంబేద్కర్ పట్ల భారత రాజ్యాంగం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని మార్చి 10 నుండి జరుగే పార్లమెంటు సమావేశాల్లో రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్లో మాట్లాడి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి సాంస్కృతిక విభాగం జాతీయ కన్వీనర్ గట్టగల్ల సంజీవ్ప్రజాసంఘాల రాష్ట్ర కో ఆర్డినేటర్ పాలకుర్తి కృష్ణ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భద్రునాయక్, కంబంపాటి రాజారత్నం నరపోగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**

## గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు**

క్రైమ్ ఖమ్మం మార్చి 13 ప్రభాతవార్త



గ్రామీణ మండల పట్టణ ప్రాంతాల్లో నేడు శుక్రవారం హోలీ సందర్భంగా గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు హెచ్చరించారు, ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి గురువారం ఈ ప్రకటన ఆయన చేశారు, జిల్లా వ్యాప్తంగా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్టివ్ ఆంక్షలు అమలులో ఉంటాయని పేర్కొన్నారు, ఈ పండుగ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రోడ్లపై అంతరాయం కలిగించొద్దని సూచించారు, ఎవరైనా వాహనాలపై గుంపులు గుంపులుగా తిరుగుతూ పరిచయం వ్యక్తులపై రంగులు చల్లడం మంచి పద్ధతి కాదని వివరించారు, వాహనాలు రాకపోకల సమయాల్లో వెళ్లే వారిపై అలాంటివారు అనుమతులు లేకుండా బలవంతంగా రంగులు చల్ల వద్దని కోరారు, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడంతో పాటు శాంతి భద్రతలకు కలగకుండా చూసుకోవాలన్నారు, హోలీ పురస్కరించుకొని ఈనెల 14 ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు పాటించాలన్నారు, ప్రధాన కూడళ్ళ వద్ద విస్తృత బందోబస్తు ముమ్మరపెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామన్నారు, సాగర్ ప్రధాన కాలువ మున్నేరు రిజర్వాయర్ల వద్ద పోలీస్ బందోబస్తు వినియోగించాలని అధికారులకు ఆదేశించారు,

**నేడు మద్యం విక్రయాలు నిషేధం**

ప్రభుత్వ నిబంధనలు పురస్కరించుకొని, హోలీ పండుగ రోజున మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఉత్తర్వులు జారీ చేశారు, శుక్రవారం 14వ తేదీ కమిషన్ రేట్ పరిధిలోని బార్ అండ్ రెస్టారెంట్లు కూడా మూసివేయాలని ఆదేశించారు, కలదు కోణాలు సైతం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు విక్రయాలు చేయకూడదని తెలిపారు, ఒకవేళ నిబంధన పాటించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,




## చదువుతో పాటు క్రీడల్లో ముందుండాలి

**న్యూ విజన్ స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ కార్తీక్ కీర్తి**
**అట్ట హాసంగా న్యూ విజన్ వార్షిక క్రీడా మహోత్సవం**

ఖమ్మం విద్యా విభాగం మార్చి 13, ప్రభాత వార్త:

నగరంలోని న్యూ విజన్ పాఠశాల ప్రైమరీ,ప్రీ ప్రైమరీ విభాగం వార్షిక క్రీడా మహోత్సవాన్ని గురువారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించినట్లు ప్రైమరీ ప్రిన్సిపాల్ సిహెచ్ మాధవి తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సి.హెచ్.కార్తీక్, పి.కీర్తి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులను చిన్నప్పటినుంచే ప్రోత్సహించడానికి ఒక వారం రోజులపాటు అన్ని క్రీడాంశాలలో ఆటల పోటీలను ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు . ఈ ఏడాది ఛాంపియన్షిప్ ఎల్లో హౌస్ వారు నిలిచారు. తదనంతరం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్ అబాద్ అలీ ,జే.వి.మైఖేల్,సిహెచ్ మాధవి,పి.శ్రీలేఖ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో హోలీ సంబురాలు





ఖమ్మం, మార్చి 13, ప్రభాతవార్త

స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో గురువారం హోలీ సంబరాలతో పాఠశాల విద్యార్థులు సందడి చేశారు. ఒకరికొకరు సహజ సిద్ధమైన రంగులు పూసుకుంటూ ఎంజాయ్ చేశారు. పాఠశాల మైదానంలో గన్నుల్లో రంగులు నింపి తమ స్నేహితులకు రంగులు పూస్తూ సరదా సరదాగా గడిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ వసంతకాలంలో ప్రకృతి రమణీయతను సూచిస్తూ అనాదికాలం నుంచి హోలీ సంబరాలను జరుపుకుంటున్నామని తెలిపారు. పురాణాల కాలంలో బృందావనంలో శ్రీకృష్ణుడు గోపికలతో కలిసి రంగుల వసంతంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. వాతావరణ మార్పులతో చలికాలం నుంచి వేసవి కాలానికి ప్రవేశిస్తున్న తరుణంలో సహజ సిద్ధమైన రంగులను పూసుకోవడం ద్వారా శరీరం కొత్త వాతావరణానికి అలవాటు పడే విధంగా పూర్వకాలం నుంచి హోలీ సంబరాలు జరుపుకోవడం సాంప్రదాయంగా వస్తున్నదని వివరించారు. తమ పాఠశాలలో హోలీ పర్వదిన ప్రాముఖ్యతను తెలియజేసేందుకు ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మనదేశ విభిన్న సంస్కృతి సాంప్రదాయాలకు హోలీ వేడుకలు ప్రతీకలు గా నిలుస్తున్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగర 57వ డివిజన్‌లో మున్సిపాలిటీ కమిషనర్ పర్యటన

ఖమ్మం కార్పొరేషన్ మార్చి 13 ప్రభాతవార్త



ఖమ్మం నగర పరిధిలోని 57వ డివిజన్లో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ శుక్రవారం 57వ డివిజన్ నందు సుడిగాలి పర్యటన చేసినారు ఈ పర్యటనలో భాగంగా కమిషనర్ 50వ డివిజన్ కార్పొరేటర్ ముస్తఫా ఫరీదా బేగం 57వ డివిజన్ ప్రజలు కలిసి డివిజన్లో ఉన్న పలు సమస్యల మీద కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా వారు స్థానిక 57 వ డివిజన్ లో ప్రైమరీ స్కూల్ మరియు హై స్కూల్ అంగన్వాడీ స్కూల్ మరియు స్కూల్ కి సంబంధించిన డైనింగ్ టేబుల్ చైర్స్ మరియు డిజిటల్ బోర్డు డివిజన్ కుసంబందించిన డ్రైనేజ్ లు సీసీ రోడ్స్ పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ.. వాటిపై స్పందించి వెంటనే అమలు చేస్తాం అని మునిసిపల్ కమీషనర్ తెలిపినారు ఈ కార్యక్రమం జిల్లా నాయకులు ముస్తఫా డివిజన్ అధ్యక్షులు దేవుళ్ళ ప్రసాద్ డివిజన్ సెక్రటరీ బట్టు స్టాలిన్ వైస్ ప్రెసిడెంట్ దేవి సింగ్ మరియు రాజా పరుశరామ్ మల్లేష్ మస్తాన్ మోహన్ రవీందర్ భద్రం మోలాలి యాకుబ్ వజీర్ అలియా కనకరాజు పాల్గొన్నారు.

## ఉద్యోగం కల్పించి బకాయిలు చెల్లించండి

**విలేకరుల సమావేశంలో బాధితుడు పఠాని కృష్ణయ్య**




ఖమ్మం మార్చి13, ప్రభాత వార్త:

23 సంవత్సరాలు అనుభవం కలిగిన తనను ఉద్యోగం కల్పించకపోగా బకాయిలు కూడా చెల్లించలేదని తక్షణమే ఉద్యోగం కల్పించి పెండింగ్లో ఉన్న బకాయిలు చెల్లించాలని బాధితుడు పఠాని కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వైరా మండలం,తాటిపూడి గ్రామం కు చెందిన పఠాని కృష్ణయ్య ఖమ్మం ప్రెస్ క్లబ్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సివిల్ ఇంజనీరింగ్ లో మాస్టర్స్ డిగ్రీ డి జి డబ్ల్యు ఐ డి సి శాఖలో సైట్ ఇంజనీర్ గా 23 సంవత్సరములు పనిచేశానని, ఎస్ ఎస్ ఎ నుండి తెలంగాణ విద్య సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ లో విలీనం అయిన తర్వాత వారి మాతృశాఖ వారు జీతాలు తీసుకొని మాకు ఇవ్వలేదని . ప్రస్తుత కలెక్టర్ అనుమతి ఉన్నప్పటికీ తనను ఉద్యోగంలోనికి తీసుకోనకుండా , బకాయి జీతాలు ఇవ్వకుండా తీవ్ర మానసిక వేదనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం తనకు న్యాయం చేసి ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# నూతన బొగ్గుగనులు ఏర్పాటుచేయాలి

**- కోల్ రేటు తగ్గించాలి**

**- సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమే ధ్యేయం**

**- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఎస్‌సీడబ్ల్యూయూ) రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.రాజ్‌కుమార్**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 13 ః

నూతన బొగ్గుగనులు రాకుంటే 2030-2035వరకు సింగరేణి సంస్థ పరిస్థితి ఆందోళనకరంగా మారనుందని, కొత్తగనులు ఏర్పాటుచేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఎస్‌సీడబ్ల్యూయూ) రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.రాజ్‌కుమార్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం రీజియన్‌కు గ్రహణం పట్టిందని, కొత్తగనులు వచ్చే అవకాశం లేదన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం వేలంలో పాల్గొని కొత్తగనులు ఏర్పాటుచేయాలన్నారు. ఇటీవల సింగరేణి



సంస్థ యాజమాన్యంతో స్ట్రక్చర్ సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సమావేశంలో ప్రధానమైన 14అంశాలను సీఅండ్ఎండీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు నూతన గనుల ఏర్పాటులో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయని, సింగరేణి సంస్థ యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. అండర్‌గ్రౌండ్ మైన్స్ మూతపడే అవకాశముందని, సింగరేణి సంస్థ వేలంలో పాల్గొని కొత్తగనుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి కోల్‌ధరలు ఎక్కువగా ఉండడంతో ప్రైవేటు సంస్థలవారు కొనేందుకు ముందుకు రావడంలేదన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం కోల్‌రేట్‌ను తగ్గించాలన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం తమ యూనియన్ ధ్యేయమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, ఉపాధ్యక్షులు రామనర్సయ్య, ఆవుల నాగరాజు, సురేందర్, రాములు, జీవీ పాల్గొన్నారు.

# మణుగూరు ఓసీ విస్తరణలో భూములు కోల్పోతున్న రైతులకు మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలి

**- భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు బీఆర్ఎస్ నాయకుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 13 ః



మణుగూరు ఓసీ విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న గిరిజన, గిరిజనేతర రైతులందరికీ మెరుగైన ప్యాకేజీ, శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ గురువారం భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు మండల బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. మణుగూరు మండలంలోని మణుగూరు, తిర్లాపురం, రామానుజవరం రెవెన్యూ గ్రామాలపరిధిలో రెండుపంటలు పండే వ్యవసాయభూములను ఓసీ విస్తరణలో రైతులు కోల్పోతున్నారని, వారి జీవనవిధానంపై తీవ్రమైన ప్రభావం పడనుందని, రాష్ట్రప్రభుత్వం, సింగరేణి సంస్థ యాజమాన్యం నిర్వాసిత రైతులకు మెరుగైన నష్టపరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, పర్మినెంట్ ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు, బీఆర్ఎస్‌పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు, నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, జావిద్‌పాష, జక్కం రంజిత్‌కుమార్, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- ఎస్‌సీడబ్ల్యూయూ రాష్ట్ర కార్యదర్శి రాజ్‌కుమార్‌కు ఇఫ్టూ నాయకుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 13 ః

సింగరేణి సంస్థ పరిరక్షణ, పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికుల ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరుతూ గురువారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఎస్‌సీడబ్ల్యూయూ) రాష్ట్రప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జానపద కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలుగా పూజారి జ్యోతి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 13 ః



జానపద కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలుగా పూజారిజ్యోతిని ఎన్నుకున్నట్లు గురువారం తెలిపారు. ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వంగా శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్రప్రధాన కార్యదర్శి సుంచు లింగయ్యల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.

# పోలీసులకు ప్రశంసా పత్రాలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 13 ః



లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కరించినందుకు ఏడూళ్లబయ్యారం ఎస్ఐ రాజ్‌కుమార్, కోర్టు కానిస్టేబుల్ కిషోర్‌లకు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ రవీంద్రారెడ్డి, ఏడూళ్లబయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య చెంతకు గోటి తలంబ్రాలు

పినపాక ప్రభాతవార్త, మార్చి 13:



భద్రాచలం రామయ్య కళ్యాణ మహోత్సవంలో భాగంగా మండల పరిధిలోని పలు గ్రామాలలోని స్థానిక భక్తులు గోటి తలంబ్రాలను వలిచే కార్యక్రమం గురువారంతో పూర్తిచేసుకుని కాలినడకన స్థానిక దేవాలయలలో పూజలు నిర్వహించుకుని గురువారం సాయంత్రం భద్రాచల పుణ్యక్షేత్రానికి బయలుదేరారు. ఏడుళ్ళ బయ్యారం మల్లారం,జానంపేట, పినపాక పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వెళ్లారు. ఇ బయ్యారం గ్రామంలో గల కనకదుర్గ ఆలయం,శ్రీ సాయిబాబా ఆలయం, మల్లారం గ్రామంలో గల శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం, కనకదుర్గ మాత ఆలయం నుంచి భక్తులు గోటి తలంబ్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు అనంతరం భద్రాచలం వరకు భక్తులు పాదయాత్రతో తరలి వెళ్లారు.గత పది సంవత్సరాలుగా గోటి తలంబ్రాలను భద్రాద్రి రామయ్య చెంతకు వెళుతున్నట్లుగా భక్తులు తెలియజేశారు.




# ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 13 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ, జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి, అమ్మానాన్న వృద్ధాశ్రమం, బాలవెలుగు పాఠశాలల్లో కేక్ కట్‌చేసి బర్త్‌డే వేడుకలను నిర్వహించి పండ్లు, పాలు, వృద్ధులకు చీరెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు ఇజ్రాయిల్, పవన్‌కుమార్, ముఖేష్, వెంకటేష్, శ్రీనివాస్, వినోద్, ప్రసాద్, నాగరాజు, రేవన్, ఏనిక ప్రసాద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థను కాపాడుకుందాం

**- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఎస్‌సీడబ్ల్యూయూ) రాష్ట్రప్రధాన కార్యదర్శి వై.రాజ్‌కుమార్**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 13 ః



సింగరేణి సంస్థ యాజమాన్యం 10సంవత్సరాలుగా కొత్తగనులు ప్రారంభించకపోవడం వల్ల ఇబ్బందికర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని, సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు అన్ని యూనియన్లు ఐక్యం కావాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఎస్‌సీడబ్ల్యూయూ) రాష్ట్రప్రధాన కార్యదర్శి వై.రాజ్‌కుమార్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2, జీఎం ఆఫీస్ ఫిట్‌మీటింగుల్లో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ మనుగడ, కార్మికుల భవిష్యత్ దృష్ట్యా రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా చొరవతీసుకొని కొత్తగనుల ఆమోదం కొరకు అనుమతులు ఇప్పించాలన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీసీఎం మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర బొగ్గుగనుల శాఖా మంత్రి కిషన్‌రెడ్డిలను కలిసి కొత్తగనుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అనుమతులు తీసుకురావాలని కోరినట్లు తెలిపారు. 12సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌ప్రభుత్వం, టీబీజీకేఎస్ యూనియన్ కొత్తగనులు ప్రారంభించకపోవడం వల్ల సింగరేణి సంస్థకు, కార్మికులకు ఆందోళనకర పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయన్నారు. ఇటీవల జరిగిన స్ట్రక్చర్ మీటింగ్‌లో అనేకసమస్యలపై చర్చించి, మేనేజ్మెంట్‌తో వాటి పరిష్కారానికి అంగీకారం తెలిపే విధంగా కృషిచేశామన్నారు. ఈ సమావేశంలో బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, రామనర్సయ్య, మేకల ఈశ్వరరావు, ఆవుల నాగరాజు, సురేందర్, కుమారస్వామి, రాజశేఖర్, రవికుమార్, పాపారావు, శరత్, సతీష్, కృష్ణ, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**కొత్తగూడెం టౌన్, మార్చి 13 – ప్రభాతవార్త:**



సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో కలిసిన ఐ.ఎన్.టి.యు.సి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్. ఉద్యోగులు పలు సమస్యలపై వివరించారు. అందులో ముఖ్యంగా మాన్ పవర్ సర్దుబాటు చేయాలని , సి.హెచ్.పి లో డస్ట్ నియంత్రణ చేపించాలని మరియు ఈపీ ఆపరేటర్లు సర్వేడ్ ఆఫ్ మిషనరీ వల్ల ఇబ్బంది పడుతున్నామని తెలియజేశారు.నూతనంగా మిషనరీ కొనుగోలు చేయాలని కోరారు. ఐఎన్టీయూసీ నాయకులు పై విషయాలపై జనరల్ మేనేజర్ శాలెం రాజు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తామని తెలియజేశారు. ఐఎన్టీయూసీ యూనియన్ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ సహనం దాతృత్వాల కలయికే రంజాన్ నెల ఉపవాస లక్ష్యం

**కొత్తగూడెం టౌన్, మార్చి 13 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం ఇస్లాం మూలస్తంబాములో జకాత్ ముఖ్యమైనది ఉర్దూ ఘర్ ప్రెసిడెంట్ నయీమ్ ఖురేషి మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణ స్థానిక రామ టాకీస్ ఏరియా ఇబదూర్ రెహమాన్ మసీదు నిర్వాహకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని వారు మాట్లాడుతూ క్రమశిక్షణ, సహనం, దాతృత్వాల కలయికే రంజాన్ నెల ఉపవాస లక్ష్యమని ఇస్లాంలో నమాజ్ ఉపవాసం హజ్ ఎంత ముఖ్యమైనవో అలాగే జకాత్ కూడా ఒకటని సంపన్న వర్గాలకు చెందిన ముస్లింలు తమ సంపాదనలో నుండి రెండున్నర శాతం జకత్ చెల్లించటం అవశ్యకమని దీని ద్వారా నిరుపేదలకు చేయూత అందించడం జరుగుతుందని ఎవరైతే కడుపునిండా తిని తన పోరుగువాడు ఆకలితో అలమటించిన పట్టించుకోకుండా ఉంటాడో అతని ముస్లిం కాదని మహమ్మద్ ప్రవక్త (స. అ. సం ) బోధనలు మనకు ఆదర్శమని అన్నారు. రంజాన్ కు ఇంకో ప్రాముఖ్యత ఉందని రంజాన్ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని రంజాన్ కు దివ్య ఖురాన్ అవతరించిన నెల అని కూడా అంటారన్నారు అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మసీదు నిర్వాహకులు తో పాటు ఎండీ జమాల్, ఫరీద్, ఎండీ హామీద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు నయీామ్ ఖురేషి

**కొత్తగూడెం టౌన్, మార్చి 13 – ప్రభాతవార్త:**



రాష్ట్ర మైనార్టీ నాయకులు ఉర్దూగర్ చైర్మన్ నయీామ్ ఖురేషి జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా జరుపుకునే పండుగ హోలీ అని సుఖం దుఃఖం సంతోషం విచారం అన్ని కలిసిన రంగులే ఈ హోలీ పండుగ అని రాగద్వే శాలకు అతీతంగా అందరిని ఒక చోటుకు చేర్చే పండుగ హోలీ అని నయీామ్ ఖురేషి జిల్లా ప్రజలందరికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంఆర్‌జిలో హోలీ వేడుకలు

**ఇల్లందు టౌన్, మార్చి 13, ప్రభాతవార్త:**



పట్టణంలోని ఎం.ఆర్.జి నారాయణ హై స్కూల్ లో గురువారం హోలీ పండుగను సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగులు చల్లుకోని ఆనందంగా గడిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఒంగూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బందికి, ఇల్లందు పట్టణ, మండల ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తమ పాఠశాలలో ప్రతి ఒక్క పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ లైసెన్ ఆఫీసర్‌కి ఘనంగా సన్మానం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**



సింగరేణి కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో ఎలక్ట్రికల్ ఇంజనీర్ గా పనిచేస్తున్న గోడేండ్ల నాగశేషుని ఇల్లందు ఏరియా బీసీ అసోసియేషన్ లైజన్ ఆఫీసర్ గా నియమించారు. ఈ సందర్భంగా గురువారం కోయగూడెం పిట్ ఆఫీస్ ఆవరణ కళ వేదికనందు లీలా కృష్ణ అధ్యక్షతన ఇల్లందు బీసీ అసోసియేషన్ కమిటీ గజమాలతో ఘనంగా సత్కరించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేసించి కార్యదర్శి యస్. వి. యస్. యన్. రాజు మాట్లాడుతూ.. రెండు సంవత్సరాల నిరీక్షణ తర్వాత ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మేనేజంగ్ డైరెక్టర్ బాలరాంనాయక్ కృషితో యావత్ సింగరేణి అన్ని ఏరియాలలో లెజెన్ ఆఫీసర్ ని నియమించు కోవడం జరిగిందన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకి ఈ సందర్బంగా కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ ని బలోపేతానికి, కమిటీలు వేసుకొని బలోపేతం చేద్దాము అని అన్నారు. ఈ సందర్బంగా అసోసియేషన్ కోసం కార్యాలయాన్నీ కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉపాధ్యక్షులు సాంబయ్య మాట్లాడుతు అసోసియేషన్ పరముగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు మాట్లాడుతూ.. కోయగూడెంలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ గా పని చేస్తున్నా నాగశేషుకి లైజన్ ఆఫీసర్ నియమించడం శుభపరిణమము అని కొనియాడారు. కార్మికుల సమస్య లను తన దృష్టికి తీసుకు వస్తే న్యాయపరముగా పరిష్కరిస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు, పులి పూర్ణచదర్ రావు, ట్రజరర్ యాదగిరి, కోయగూడెం మేనేజర్ సౌరబ్ సుమన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివశంకర్. యస్సి, ఎస్టీ లైజన్ ఆఫీసర్ వుడేం బ్రమ్మం, యస్ ఓ శ్రీకాంత్, ఏఐటీయూసీ నుండి వెంకటేశ్వర్లు, సర్వర్. ఐ ఎన్ టి యు సి నుండి అశోక్,భూక్యా నాగేశ్వరావు, శ్రీనివాస్, బాసు, సూరి, కోరిపెల్లి నాగేశ్వరావు, చారి, శివ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో సాహితి ప్రభంజనం

**ఇల్లందు అర్బన్, ప్రబాతవార్థ:**

కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ 1,3,5వ సెమిస్టర్ ఫలితాల్లో ఇల్లందు సాహితి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారని గురువారం కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్ తెలిపారు. బీఎస్సీ ఎంపీసీఎస్ లో సయ్యద్ హాజీరా 8.91, బి. ఉజ్వల 8.83, ఎస్.కె తన్వీర్ తబుసం 8.69, ఎస్.కె సమీరా 8.59, జి. స్వాతి 8.22, ఎస్జిపిఎ పాయింట్లు సాధించారన్నారు. అదేవిధంగా బిఎస్సి బిజెడ్సి లో జి. పల్లవి 8.86, పి. ప్రమీల 8.70, కె. రితిక 8.50, డి. నవ్య 8.48, ఎస్. కె. షరీఫా సుల్తానా 8.43, పి. శ్రావణి 8.27, యం. మణి చందన 8.22, ఎస్. కె. సారా తబసుమ్ 8.21 ఎస్జిపిఎ పాయింట్లు సాధించారని తెలిపారు. బీకాంలో ఈ. ప్రవళిక 8.70, కీర్తి ప్రజాపత్ 8.69, యండి. సన 8.34, ఎస్.కె. సాదియా తన్వీర్ 8.29, తృప్తి అగర్వాల్ 8.28, డి. ముక్తానందిని 8.09, ఆర్. స్పందన 8.07, పి. హేమంత్ కుమార్ 8.02 ఎస్జిపిఎ పాయింట్లు సాధించి సాహితి విద్యార్థుల సత్తా చాటారని పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు. భవిష్యత్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా యాజమాన్యం కార్యాచరణ రూపొందించిందని తెలిపారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్డులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏ. దామోదర్ రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.




## లక్షల ఎకరాలు పంచింది సిపిఐ

**ఇల్లందు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలంలో పది లక్షల ఎకరాల భూస్వాముల భూములను పేదలకు పంచి పెట్టింది సిపిఐ పార్టీ అని, ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కే. సారయ్య గుర్తు చేశారు. పట్టణ 15వ, శాఖ మహాసభ గురువారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆది నుండి పేదల పక్షాన పోరుసలిపింది ఎర్రజెండా అని తెలిపారు. దేశంలో సిపిఐ పార్టీ ఆవిర్భవించి ఇప్పటికీ 100 ఏళ్ళు అవుతున్నదని, ఈ చరిత్ర ఏ పార్టీకి లేదన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. పార్టీ శాఖ కార్యదర్శిగా ప్రసాద్, సహకార దర్శిగా బోడ రవి తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దేవరకొండ శంకర్, నజీర్, బాస శ్రీనివాస్, రవీందర్, కొమరయ్య తదితరులు ఉన్నారు.

## సేవాలాల్ సేన మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**గుండాల, మార్చి 13 ప్రభాతవార్త:**




మండలంలోని కాచనపల్లి గ్రామపంచాయతీ జగ్గు తండా యందు సేవాలాల్ సేన సమావేశం జిల్లా అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు. వారు ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ ఈరోజు గుండాల మండలం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ..మండల అధ్యక్షులుగా గూగులోత్ నగేష్ నాయక్ ను నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. త్వరలోనే పూర్తిస్థాయి మండల కమిటీని ప్రకటిస్తామని అన్నారు. 10 గిరిజన రిజర్వేషన్ పెంపు జీవో నెంబర్ 33 కు చట్టబద్ధత కల్పించాలని అన్ని రంగాలలో అమలు చేయాలని అలాగే ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి కొనసాగించాలని నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించి తండా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సమస్యలపై కొట్లాడే సంఘం సేవాలాల్ సేన అని అన్నారు. గిరిజన సమస్యల పరిష్కార సాధనకై సేవాలాల్ సేన ఎల్లప్పుడు వెంట ఉంటదని అన్నారు. మండల అధ్యక్షులు గుగులోతు నగేష్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ మరియు జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. బంజారా జాతి ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పోరాటం చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా వారు సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి నాగరాజు నాయక్, బానోత్ కిషన్ నాయక్, బోడ శేఖర్ నాయక్, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ నియోజకవర్గాల్లో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లు


## - పేటలో ఐటిఐ స్థాపనకు స్థల గుర్తింపు

## - జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్

**అశ్వారావుపేట రూరల్: మార్చి 13 ప్రభాతవార్త:**



యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకువీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖల ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాల్లో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లను ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్‌లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో సుమారు 45 ఎటిసి కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఎటిసి కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు, ఇన్‌స్ట్రక్టర్‌లు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. తద్వారా శిక్షణ పూర్తిచేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందని పేర్కొన్నారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటూ అనువైన ప్రదేశాలలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే పంపాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సూచించారు.



### పేటలో ఐటిఐ స్థాపనకు స్థలం గుర్తింపు: జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

జూమ్ సమీక్ష సమావేశం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ అశ్వారావుపేటలో ఐటిఐ స్థాపనకు స్థల గుర్తింపు ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు. గుర్తించిన స్థలం రహదారికి దగ్గరలో ఆర్‌టిసి రవాణా సౌకర్యం కూడా ఉందని, దగ్గరలో పరిశ్రమలు కూడా ఉన్నాయని, ఐటిఐ స్థాపనకు అన్ని రకాల అనువైన స్థలాన్ని గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోనే అశ్వారావుపేట ఆయిల్‌ఫామ్ హబ్‌గా ఉందని, అశ్వారావుపేటలో వ్యవసాయ కళశాల కూడా ఉన్నందున ఐటిఐ కళాశాలలో వ్యవసాయానికి సంబంధించిన కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ సూచించారు. దానికి గాను ఏ కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ఎక్కువ లాభం చేకూరుతుందో తగిన నివేదికలు సమర్పించాలని ప్రిన్సిపాల్ సెక్రటరీ సంజయ్‌కుమార్ కలెక్టర్‌కు సూచించారు.




# పేటలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

**అశ్వారావుపేట రూరల్: మార్చి 13 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేటలో తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్, తాడేపల్లి రవి, చిప్పనపల్లి బజారయ్య, మోటూరి మోహన్, కలకోటి సత్యనారాయణ, సోమాని రమేష్, నక్కా రాంబాబు, ఆరేపల్లి గోవింద్, తగరం హరికృష్ణ, చరణ్, హుస్సేన్, నాగు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు నాయకులను అరెస్టుచేయడం సరైంది కాదు

**దమ్మపేట, మార్చి 13 ప్రభాతవార్త:**



సంయుక్త కిసాన్ మోర్చ జాతీయ కమిటి పిలుపులో భాగంగా హైదరాబాద్‌లో జరిగే ధర్నాకు వెళ్తున్న రైతు నాయకులను దమ్మపేట పోలీస్‌లు అక్రమంగా అరెస్టు చేయడం సరైంది కాదని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తెచ్చిన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం రద్దు చేయాలని, 3 వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కేంద్ర నరేంద్రమోడీ నాయకత్వంలో జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ ముసాయిదాను విడుదల చేసిందని ఈ ముసాయిదాలో కనీసం మద్దతు ధరల చట్టం కాని, కొనుగోలు గ్యారెంటీగాని లేదని అన్నారు. ఇది కేవలం కార్పొరేట్‌లకు వ్యవసాయ రంగాన్ని తాకట్టు పెట్టే విధంగా ఉందన్నారు. ధర్నాకు వెళ్తున్న సిపిఐఎంఎల్ మాస్‌లైన్, సిపిఎం, సిపిఐ, రైతు సంఘాల నాయకులను దమ్మపేట పోలీస్‌లు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రైతాంగ ఉద్యమాలను అడ్డుకోవాలని చూస్తే పెద్ద ఎత్తున ఎస్‌కెఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు.

# వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్గా ఢిల్లీ వెంకటేశ్వర్లు

**జూలూరుపాడు, మార్చి 13 – ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కాకర్ల గ్రామం పాలగుట్టపై వేంచేసియున్న శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్గా ఢిల్లీ వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు ఇప్పటివరకు చైర్మన్‌గా పనిచేసిన చెరుకుమల్లి కృష్ణయ్య పదవీకాలం ముగియడంతో గురువారం గ్రామస్తులు ఆలయంలో సమావేశం ఏర్పాటు చేసి ఢిల్లీ వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయనను ఘనంగా పూలమాలలు శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ.... చైర్మన్గా పనిచేసిన చెరుకుమల్లి కృష్ణయ్య ఆలయ అభివృద్ధికి శక్తివంతం లేకుండా కృషి చేశారని దైవ కార్యక్రమాలు నిర్వహణ ను ప్రశంసిస్తూ ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు, కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్, సహకార సంఘ చైర్మన్ చీమలపాటి భిక్షం, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చావా వెంకట రామారావు, పదిమల్ల రాంబాబు, కళ్యాణపు వెంకట నరసయ్య, చెరుకుపల్లి నవీన్, పాతర్లపాటి వెంకయ్య రాచబట్టి కృష్ణారావు సుబ్బని శ్రీనివాస్ కళ్యాణ చంద్రగిరి రమేష్ సున్నం ప్రసాద్ లింగారావు మిర్యాల రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెదవాగు ప్రాజెక్టును సందర్శించిన మాజీ మంత్రి జలగం

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 13 ప్రభాతవార్త:**



మండలంలోని పెదవాగు ప్రాజెక్టును మాజీ మంత్రి జలగం ప్రసాదరావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన సమావేశంలో జలగం మాట్లాడుతూ ఈనెల 17న సెంట్రల్ కమిటి మెంబర్ హుసే ్సన్ నాయక్ పెదవాగు ప్రాజెక్టును సందర్శిస్తున్నారని తెలిపారు. కావున ఆ రోజున గ్రామస్థులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని మన సమస్యలను వారికి వివరిస్తే వారు కేంద్రంతో మాట్లాడి ప్రాజెక్టుకు పూర్వ వైభవం తెచ్చే విధంగా కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముందస్తు హోళీ సంబురాలు

***టేకులపల్లి, మార్చి 13 - ప్రభాతవార్త:***



బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు హోళీ సంబురాలు నిర్వహించారు. విద్యార్థులు, టీచర్స్ ఈ సంబురాల్లో పాల్గొని సంప్రదాయ రీతిలో పసుపు, కుంకుమలతో ఎలాంటి కెమికల్ ప్రభావం లేకుండా ఈ ముందస్తు హోళీ పండుగ జరుపుకున్నారు. హోళీ పండుగ ప్రాముఖ్యత ను విద్యార్థులకు వివరించారు. ఇళ్ల దగ్గర అన్ని జాగ్రత్తల తో హోళీ జరుపుకోవాలని సూచించారు. హెచ్ఎం ఎం. జ్యోతి రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీచర్స్ జర్పుల పద్మ, నీరజా షారోన్, ఎండీమ్ కుక్ సరోజ లు పాల్గొన్నారు.

# సీనియర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుని సన్మానించిన వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్

**జూలూరుపాడు, మార్చి 13 – ప్రభాతవార్త:**


జూలూరుపాడు లో ఇటీవల నూతనంగా ఏర్పాటైన సీనియర్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులను గురువారం కాకర్ల సంతాన వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ నూతన చైర్మన్గా ఎన్నికైన ఢిల్లీ వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా సీనియర్ ప్రెస్ క్లబ్ సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు షేక్ జానీని శాలువాతో సత్కరించారు. సీనియర్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు దేవాలయ నూతన చైర్మన్ గా ఎన్నికైన వెంకటేశ్వర్లు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పుణ్యకంటి సతీష్, టిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు చావా రామారావు, జర్నలిస్టులు, కొలిపాక చంద్రశేఖర్, శివమూర్తి, సిహెచ్ నరసింహారావు, కాళ్లూరి ప్రవీణ్, షేక్ బుడన్ పాషా, ఉసికెల రమేష్, పుల్లారావు, దిలీప్, జ స్వ ం త్ పాల్గొన్నారు.



# వ్యవసాయ క్షేత్రంలో మంత్రి తుమ్మల

**దమ్మపేట, మార్చి 13 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం తన సొంత వ్యవసాయ క్షేత్రంలో కొద్దిసేపు గడిపారు. తుమ్మల స్వగ్రామం గండుగులపల్లి వచ్చిన నేపథ్యంలో ఆయన వ్యవసాయ క్షేత్రంలో సాగు చేస్తున్న పంటలను సందర్శించి వాటి బాగోగులను పరిశీలించారు. వ్యవసాయంపై ఉన్న మక్కువతో మంత్రి తుమ్మల పలు రకాల నూతన వంగడాలను సాగు చేస్తుంటారు. ఈ క్రమంలో స్వగ్రామం వచ్చినప్పుడల్లా ఏమాత్రం కొద్ది సమయం దొరికిన వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేస్తుంటారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ప్రశ్నిస్తేనే సమస్యపై పూర్తి అవగాహన

**- క్రమశిక్షణతో నేర్చుకోవాలి: ఎస్ ఆర్ ఆర్ మాజీ చైర్మన్ హెచ్.రాజేష్**

కారేపల్లి మార్చి 13 ప్రభాతవార్త :



విద్యార్థులు ప్రతి అంశంలో ప్రశ్నిస్తేనే ఆ సమస్యపై పూర్తి అవగాహన కలుగుతుందని క్రమశిక్షణతో విద్య నేర్చుకోవాలని ఎస్ ఆర్ ఆర్ మాజీ చైర్మన్ హెచ్ రాజేష్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గల బ్రిలియంట్ స్కూలును గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించే క్రమంలో పిల్లలకు మీకు అర్థమైందా అని ప్రశ్నించినప్పుడు విద్యార్థులు తెలియకపోతే తెలవదు అని సమాధానం ఇస్తే మరోసారి ఆ అంశాన్ని ఉపాధ్యాయులు తెలుపుతున్నారు. విద్యార్థు దీంతోనే ప్రశ్నించేతత్వం అలవర్చుకొని తమ జీవితాలకు ఉజ్జల భవిష్యత్తును ఏర్పరచుకోవచ్చు అన్నారు. వచ్చే అకాడమీతో సంవత్సరంలో తిరిగి పాఠశాలను సందర్శించినప్పుడు ఎంతమంది విద్యార్థులు చెప్పిన అంశాన్ని పాటించారో తెలుసుకుని వారికి ప్రత్యేక బహుమతులు అందజేస్తానని తెలిపారు విద్యార్థులు పాఠశాలలో చేరినప్పుడు లెర్నింగ్ విషయాల్లో ఏ మాత్రం అవగాహన ఉందో తెలుసుకొని ప్రతి ఒక్క విద్యార్థికి ప్రొఫైల్ ఏర్పాటు చేసి దానికి అనుగుణంగా బోధిస్తే బాగుంటుందని సూచించారు. విద్యార్థుల్లో ప్రధానంగా బేసిక్ నాలెడ్జ్ ఎంత ఉందో తెలుసుకొని దానికి అనుగుణంగా విద్యా బోధన కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీకే 7 ఓసి ప్రైవేటీకరణ అడ్డుకోవడం కోసం ఐక్యపోరాటాలు అవసరం: వాసిరెడ్డి

కొత్తగూడెం టౌన్, మార్చి 13 - ప్రభాతవార్త:



వీకే7 ఓసి ప్రైవేటీకరణ కి వ్యతిరేకిస్తూ సింగరేణికే అప్పగించాలని గేట్ మీటింగ్లో తెలియజేయడం జరిగినది. ఈ యొక్క మీటింగ్ కి అధ్యక్షత వహిస్తున్నటువంటి పిట్ సెక్రెటరీ హుమాయిన్ అలాగే ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ... ఈనెల 7,8 తేదీలలో సి యండి స్థాయి లో జరిగిన మీటింగ్ నందు ఉద్యోగుల సంక్షేమం లో భాగంగా సొంత ఇంటి పథకం, వడ్డీ లేని ఋణం, కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయాలు, ప్లే డే లలో ఎన్1 ఎత్తి వేయాలని, ప్రస్తుతం వున్నా జనరల్ మజ్దూర్, బదిలీ వర్కర్ హోదా పేర్లను మర్చి జనరల్ అసిస్టెంట్ గా చేయాలనీ, ఇంకమ్ టాక్స్, సోంత ఇంటి. పథకం, తదితర అంశాలపై మీటింగ్లో పూర్తి స్థాయి లో మాట్లాడడం జరిగిందని. మీటింగ్ అనంతరం కొత్తగా చేరిన ఉద్యోగస్తులు 44 మంది ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ సెక్రెటరీ సాబీర్ పాషా, బ్రాండ్ సెక్రెటరీ వి మల్లికార్జున రావు, జి వీరస్వామి, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలనలో రాజ్యాంగ సంస్థల నిర్వీర్యం

**- ఎర్రజెండా వీరుల జీవితం మార్గదర్శకం**


కారేపల్లి: మార్చి 13 ప్రభాతవార్త :



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని, మాటల గారడీతో పాలన సాగిస్తుందని సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు పి సోమయ్య అన్నారు. చీమలపాడు సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు ఎరిపోతు నాగయ్య సంస్మరణ సభ మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగింది. నాగయ్య స్థూపాన్ని పి. సోమయ్య, జెండాను పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో పి సోమయ్య మాట్లాడుతూ కేంద్రం లోని మోడి ప్రభుత్వం కులమత ఉన్మాద చర్యలతో ప్రజలను విభజించి పాలన సాగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగ సంస్థలను ఏమార్చి రాజ్యాంగ విరుద్ధంగా పాలన సాగిస్తుందన్నారు. పేదల బాధలు తీర్చటానికి పోరాడేది ఎర్రజెండా అని ఆ ఎర్ర జెండా కోసం తమ జీవితాలను అర్పించిన వీరులు ఆదర్శ జీవితం మార్గదర్శకమని ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మిక కర్షక పేదలకు ఏకైక సిద్ధాంతం మార్క్సిజమని పేదల సమస్యల పరిష్కారానికి అదే ఆయుధమన్నారు. వ్యవసాయ కార్మికులు ,రైతులు ,గిరిజన, గిరిజనేతర పేదల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాల్లో ఎరిపోతు నాగయ్య ముందుండి పోరాడారని గుర్తు చేశారు. పార్టీని శత్రువు దాడుల నుండి కాపాడడంలో నిర్బంధాలను తట్టుకొని రక్షణ కవచంగా నిలబడ్డారని కొనియాడారు. చేతి పట్టిన ఎర్రని జెండాను తుది శ్వాస విడిచే సీపీఎం సిద్ధాంతం పై అపారమైన నమ్మకంతో ప్రజలకు సేవ చేశారన్నారు. నాగయ్య మార్గంలో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, నాయకులు వజ్జా రామారావు, యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్, సూరభాక ధనమ్మ, వల్లబోయిన కొండలరావు ,కల్తీ రామచంద్రయ్య, మద్దెల నాగయ్య, ఎర్రిపోతు భద్రయ్య ,కరపటి సీతారాములు, కరపటి రాంబాయి, రాసబంటి పుల్లయ్య, మన్నెం బ్రహ్మయ్య, రేమల్ల వీరస్వామి ,భానోత్ కిషన్, రాచర్ల రణధీర్, బాదావత్ శ్రీను, బచ్చల బుజ్జమ్మ, శేరు లలితమ్మ, పుప్పాల రమ, భారత లక్ష్మి, మాచర్ల రమేష్, రేమల్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ముఖ మండపానికి టైల్స్ వితరణ

కారేపల్లి మార్చి 13 ప్రభాతవార్త:



వెంకటేశ్వర స్వామి (సంత) దేవస్థానం నందు ఆలయ ముఖ మండపానికి టైల్స్ ఉత్తరనగా అందజేస్తానని మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మండేపూడి శ్రీనివాసరావు , ధర్మపత్ని రాణి దంపతులు , తెలిపారు. గురువారం స్వామివారి కల్యాణానికి వచ్చే భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేయుటకు తిరుమల తిరుపతి దేవస్థానం నుండి200 లడ్డూలు తీసుకొచ్చి ఆలయ కమిటీకి అందజేశారు. అలాగే స్వామివారి ముఖ మండపం నందు 60 వేల రూపాయలు విలువగల టైల్స్ ఈ నెలలో వేపిస్తానని హామీ ఇచ్చారు. దేవస్థానం వారు ఆ దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి, స్వామి ప్రసాదం అందించారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి నల్లమోతు శేషయ్య, జూనియర్ అసిస్టెంట్ మూడ్ మోహన్ పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

కారేపల్లి, మార్చి 13 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన కారేపల్లిలో గల సంత వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో గురువారం కన్నుల పండువగా లక్ష్మీపద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. వేద పండిత మంత్రోచ్చారణ మద్య దేవుని పెళ్లిమనంగా జరిపారు. పెళ్లి తంతు నిర్వహిస్తున్న అర్చకులు పలు ఉదాహరణలతో తెలిపిన ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది వివాహ వేడుకల్లో నిర్వహించే విధానం ప్రతి అంశానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉన్నదని ఈ విషయాన్ని భక్తులు అర్థం చేసుకోవాలని సూచించారు దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నల్లమోతు శేషయ్య ఆధ్వర్యంలో జూనియర్ అసిస్టెంట్ మూడు మోహన్ పర్యవేక్షణలోకన్నుల పండుగగా స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. కల్యాణ మహోత్సవం మంత్రోచ్చరణల మధ్య, మంగళ వాయిద్యాలు మోగుతుండగా స్వామి వారు అమ్మవారి మెడలో మంగళసూత్ర ధారణ చేశారు. అంతకుముందే స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ఆభరణాలను ధరించారు. రంగురంగుల పూలతో అలంకరించిన వేధిక పైన ఆసీనులను చేసి శాస్త్రోక్తంగా పుణ్యావాచనం, కంకణ ధారణ రక్షాబంధన్, పాదపక్షాళన, జీలకర్ర బెల్లం వంటి కళ్యాణ తంతును నడిపించారు. భక్తుల గోవింద నామ స్మరణ మధ్య వేద పండితులు బి. వాసుదేవ శర్మ, దేవేంద్ర ధోని శర్మ, బొల్లోజు సతీష్ చార్యులు ఆధ్వర్యంలో కల్యాణాన్ని జరిపించారు. అనంతరం తలంబ్రాల ఘట్టం నిర్వహించారు. కళ్యాణ పీటల మీద భక్తులు సురేందర్ మనియార్ వందన, నాగేశ్వరరావు రేవతి, శ్రీనివాసరావుఅనురాధ దంపతులు కూర్చున్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించి పరవశించిపోయారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా భక్తుల సందడితో కిటకిటలాడింది. కళ్యాణ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను, అన్నదాన ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణాధికారి నల్లమోతుల శేషయ్య, సహాయకుడు మూడు మోహన్జ్యోతి, విగ్రహ దాత పెండ్యాల లక్ష్మీనారాయణనాగమణి లతోపాటు గ్రామ పెద్దలు, ప్రముఖ వ్యాపారులు, పాత్రికేయులు, మహిళలు పాల్గొన్నారు.

## నేడే శ్రీ వీరభద్ర స్వామి కళ్యాణం

కారేపల్లి: మార్చి 13 ప్రభాత వార్త :



గిరిజన ప్రజలు ఆరాధ్య దైవంగా భావించే శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమవుతుందని ఆలయ పూజారి మూతి వీరభద్రం అన్నారు. కారేపల్లి మండల పరిధిలోని పోలంపల్లి పంచాయతీ పరిధిలో వేంచేసియున్న శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి దేవస్థానం వద్ద గురువారం ఆయన మాట్లాడుతూ భక్తులు కోరిన కోరికలు తీర్చే శ్రీ వీరభద్ర స్వామి కళ్యాణం ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శుక్రవారం నుండి ఆదివారం వరకు కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడుతుందని, భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# ముగ్గురు మంత్రులు సీఎండితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం

## - కిష్టారం బాధితులతో సింగరేణి డైరెక్టర్

*సత్తుపల్లి మార్చి 13 ప్రభాతవార్త :*



సత్తుపల్లి మండలంలోని జలగం వెంగళరావు కిష్టారం ఓపెన్ కాస్ట్ గనులనుండి ఉత్పత్తి అవుతున్న బొగ్గు రైలు ద్వారా రవాణా చేయడానికి ఏర్పాటు చేసిన శైలు బంకర్ వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని గత 30 రోజుల నుంచి నిరాహార దీక్షలు చేస్తున్న కిష్టారం బాధితులకు సింగరేణి డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సైలో బంకర్ సమీపంలో కిష్టారం అంబేద్కర్ నగర్ బీసీ కాలనీకి చెందిన బాధితులు గత 30 రోజుల నుండి టెంట్ వేసుకొని శైలో బంకర్ వళ్ళ పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని నిరాహార దీక్షలు చేస్తున్నారు ఇట్టి దీక్ష శిబిరం వద్దకు గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు లతో సింగరేణి డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ ) సందర్శించి బాధితులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పై గ్రామానికి చెందిన బాధితులు సైలో బంకర్ ప్రభావం వల్ల పడుతున్న ఇబ్బందులను జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు అయిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సింగరేణి సీఎం డి బలరాం నాయక్ లతో చర్చించి విధాన పరమైన నిర్ణయాలు తీసుకుంటామని మీరు నిరాహార దీక్షల విరమించాలని బాధితులను డైరెక్టర్ వెంకటేశ్వర్లు కోరారు. చాలా రోజుల నుంచి కూలీ నాలి చేసుకొనేటటువంటి వారు వాటిని అన్నిటినీ మానుకొని నిరాహార దీక్షలు చేస్తున్నందుకు మీ సమస్యను తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని మీరు నిరాహార దీక్షలు విరమించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ బాధితులను కోరారు. సింగరేణి యాజమాన్యం వారు ఇచ్చిన మాట తప్పితే తాము కూడా మీ వెంటే నిరాహార దీక్షలో కూర్చుంటానని డాక్టర్ మట్టా దయానంద్ ఈ సందర్భంగా బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎం సెక్యూరిటీ లక్ష్మీనారాయణ ఎస్ ఓ టు జిఎం కోటిరెడ్డి ఏజీఎం సివిల్ రామకృష్ణ ఏరియా ఇంజనీర్ సూర్యనారాయణ రాజు జె.వి.ఆర్ కిష్టారం ప్రాజెక్టు అధికారులు ఎన్ వి ఆర్ ప్రహ్లాదు ఎంవి నరసింహారావు అధికారులు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

# బెటాలియన్ కమాండెంట్ గా పెద్దబాబు

*సత్తుపల్లి మార్చి 13 ప్రభాతవార్త :*



సత్తుపల్లి మండలం గంగారం 15వ గిరిజన బెటాలియన్ కమాండెంట్ గా యన్.పెద్దబాబు గురువారంపదవీ బాధ్యతలు చేపట్టడం జరిగినది. ఈయన 2వయాపలగడ్డ బె టాలియన్ నుండి బదిలీపై సత్తుపల్లి 15వ బెటాలియన్ కమాండెంట్ గా ఇక్కడికి వచ్చిన యన్.పెద్దబాబు ని బెటాలియన్ అధికారులు సగర్వంగా ఆహ్వానించారు. 1991 బ్యాచ్ కి చెందినటువంటి యన్.పెద్దబాబు యాపలగడ్డ లోని 2వ బెటాలియన్ లో అడిషనల్ కమాండెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తు ఇటీవలే అడిషనల్ కమాండెంట్ నుండి కమాండెంట్ గా ప్రమోషన్ పొంది బదిలీపై సత్తుపల్లి 15వ కమాండెంట్ గా భాద్యతలు స్వీకరించటం జరిగింది. అదేవిదముగా ఈ బెటాలియన్ లో కమాండెంట్ గా విడులను నిర్వహించిన పీజేపిసి .చటర్జీ ఇంటలిజెన్సీ సెక్యూరిటి వింగ్, హైదరబాద్ కు బదిలీపై వెళ్ళటం జరిగినది. కొత్తగా విధుల్లో జాయిన్ అయినా కామాండెంట్ పెదబాబును బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ.శ్రీధర్ రాజా ఎస్ డి .రంగారెడ్డి మరియు బెటాలియన్ మినిస్టీరియల్ స్టాఫ్ మరియు ఆఫీసర్స్, కానిస్టేబుల్ ఆఫీసర్స్ మర్యాదపూర్వఖముగా కలవటం జరిగింది.

# ఉత్తమ అవార్డు పొందిన ఐసిడిఎస్ పిఓ, సూపర్వైజర్...

## - అవార్డు గ్రహీతలను సన్మానించిన ఐసిడిఎస్ పిడి

*సత్తుపల్లి మార్చి 13 ప్రభాతవార్త :*



సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని విధులు నిర్వహిస్తున్న అధికారి నీలను ఉత్తమ సేవలందించి నందుకు గాను ప్రాజెక్ట్ అధికారి ఎన్ కనకదుర్గ సూపర్వైజర్ యు మహాలక్ష్మి లకు మరియు అంగన్వాడి టీచర్ లక్ష్మీ అంగన్వాడి హెల్పర్ పద్మ లను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆ శాఖ అధికారులు ఉత్తమ అవార్డులక్కు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మహిళ దినోత్సవం సందర్భంగా హైదరాబాదులో అవార్డు పొందిన ఈ మహిళ అధికారులు లకు గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మల్ ఖాన్ జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఐ రామ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పసుపుగుచ్చం జ్ఞాపికను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డులు పొందిన మహిళలందరకు మహిళలందరకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి సూపర్వైజర్లు సుజాత రమాదేవి రజిని భవాని వసంత కమల గంగాజలం అంగన్వాడి ఉద్యోగులు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఆధ్యాత్మికత, మానవతకు, నిదర్శనం మొల్ల

## - నేటి సమాజం మొల్లను ఆదర్శంగా తీసుకోవాలి

## - మొల్ల జయంతోత్సవాల్లో నేదునూరి

*సత్తుపల్లి మార్చి 12 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రీయ కుమ్మర సంఘం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ట్యాంక్ బాండ్ పై మొల్ల జయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర అధ్యక్షులుఖీ తెలంగాణ ఎకానమిక్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి కనకయ్య మాట్లాడుతూ మొల్ల సామాన్య కుమ్మర కులంలో జన్మించి 15వ శతాబ్దంలోనే స్వయంగా చదువుకుని సంస్క ృతంలోని రామాయణంను తెలుగులో సరళ సుందరంగా రచించి ఆదర్శంగానిలిచా రన్నారు. ప్రభుత్వం సావిత్రిబాయి ఫూలే జయంతిని అధికారికంగా నిర్వహించినట్లె మొల్ల జయంతిని ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారికంగా నిర్వహించి భారతీయ సాహిత్య రంగంలో మొల్ల సాహిత్య ప్రభావాన్ని ప్రచారం చెయ్యాలని నేదునూరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అతిథులుగా హాజరైన తెలంగాణ కుమ్మర సంఘం880/2014 రాష్ట్ర శాఖ రాష్ట్రఖీ అసోసియేట్ అధ్యక్షులుఖీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖీరాష్ట్ర సలహాదారులుఖీ టి ఖీయాదగిరి మలికంటివెంకన్న మాట్లాడుతూ సంస్క ృతంలో రాసిన వాల్మీకి రామాయణాన్ని తెలుగులోకి అనువదించి సరళ భాషలో రామాయణాన్ని రాసిన మొల్ల సాహిత్య చరిత్రలో చేసిన కృషిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రీయ కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధరిపెల్లి మహేందర్ మాట్లాడుతూ మొల్ల తాత తిక్కన దగ్గర లేఖకునిగా పనిచేశారని పండిత కుటుంబానికి చెందిన మొదటి మహిళా కవయిత్రి అన్నారు. కుమ్మర సంఘాల నాయకులు ప్రసంగిస్తూ మొల్ల రచనలను నేటి తరానికి అందించ వలిసిన అవసరం మనపై ఉందని,బి.సి వర్గాలకుచెందిన సాహిత్య వేత్తల ద్వారా సామాజిక,ఆధ్యాత్మిక చైతన్యానికి కృషి చేయడం వల్ల మొల్ల రామాయణం విశిష్టత విశేషాలను,రచనాశైలి గురించి అవగాహన సదస్సులు నిర్వహించా లన్నారు. బి.సి బహుజన సామాజిక వర్గంలో విశేష సేవలందించిన మహిళలకు కుమ్మర కుల రచయితలకు రచయిత్రులకు వ,మేధావులకు ఆతుకూరి మొల్లమాంభ పేరున అవార్డులు ఇచ్చి ప్రోత్సాహించాలనీ. ప్రభుత్వం అధికారికంగామొల్ల జయంతి,వర్ధంతి జరుపడంతో పాటు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మొల్ల పేరుతో అవార్డులు అందించాలనీ, మొల్ల సమగ్ర చరిత్రను రచింపజేసి ప్రచురించాలని ,ప్రభుత్వ భవనాలకు, పథకాలకు ,సంస్థలకు మొల్ల పేరు పెట్టాలని తీర్మానించారు.మొల్ల విగ్రహాలు ప్రతి గ్రామం మండలంఖీ జిల్లా ఖీపట్టణ నగరాలలో ప్రతిష్టాత్మకంగా పెట్టాలని, మొల్ల సాహిత్య రచనలు ప్రింటు చేసి ఇంటింటికి మొల్ల సాహిత్యాన్ని చేర్చాలని జయంతి వేడుకల సందర్భంగా నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఈజయంతి కార్యక్రమంలో కుమ్మర సంఘాల నాయకులు మువ్వల అశోక్ ఖీ లక్ష్మీనారాయణఖీ కామిశెట్టి రాజేందర్ ఖీకాసుల జగన్ఖీ ఎ మల్లేశంఖీ డాక్టర్ఖీ రవి శంకర్ ధామ సత్యనారాయ ణ తదితరులు హాజరయ్యారు.

# మార్చి 17 నుంచి గిరిజన హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల నిరవధిక సమ్మె...

*కొత్తగూడెం, మార్చి 13 - ప్రభాతవార్త:*

రూ.26 వేల రూపాయలు వస్తున్న నెల జీతాన్ని 11700 రూపాయలకు తగ్గించటాన్ని నిరసిస్తూ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లు మార్చి 17వ తేదీ నుంచి జరుగుతున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలంటూ సమ్మెకు సిద్ధం కావాలని, ప్రచార కార్యక్రమం లో భాగంగా గిరిజన ఆశ్రమ పాఠశాల లు హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుల కే బ్రహ్మాచారి పిలుపునిచ్చారు. సమ్మె ప్రచార కార్యక్రమంలో భాగంగా రేగళ్ళ ఆశ్రమ పాఠశాలలో డైలీ వేజ్ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. 1998 నుంచి అమలవుతున్న జిల్లా కలెక్టర్ కనీస వేతనాల గెజిట్ కాదని రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జీవో 64 అమలు చేయడం డైలీ వేజ్ వర్కర్లకు తీవ్ర అన్యాయం చేస్తుందని కే బ్రహ్మాచారి విమర్శించారు. ఎక్కడైనా ప్రభుత్వాలు వేతనాలు పెంచాలి గాని కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలను తగ్గిస్తుందని ఇంతకంటే అన్యాయం మరొకటి ఉండదని పేర్కొన్నారు. జీవో 64 అమలు రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు గెజిట్ ను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 15వ తేదీలోగా ఆరు నెలల బకాయి వేతనాలను జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం చెల్లించాలని లేదంటే 17వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, గిరిజన సంఘం లక్ష్మీదేవిపల్లి మండలం నాయకులు వెంకన్న డైలీ వేజ్ వర్కర్లు మద్దెల పాపయ్య బానోత్ రామ్ చంద్ రాములమ్మ మోహన్ రావు అంజమ్మ గోబ్రీ తదితరులు పాల్గొన్నారు.



# జలగం శ్రమతో పెదవాగుకు పునర్జన్మ





**వెంగళరావు నిర్మిస్తే ప్రసాదరావు ప్రాణంపోస్తున్నారు**

**ఈనెల 17న జాతీయ ఎస్టీ కమీషన్ అధ్యయనం**

**గతేడాది ధ్వంసమైన ప్రాజెక్ట్ నేటిదాకా మోక్షం లేదు**

**ఎపి వాటాధనం రానిదే అడుగు పడదు**

**రాజ్యాంగ సంస్థ దృష్టిసారించడంతో చిగురించిన ఆశలు**

**ఆయకట్టు రైతుల అత్యవసర సమావేశం**

**ప్రభుత్వ పరంగా ఏర్పాట్లు అందుబాటులో ఉన్న గెస్ట్‌హౌస్‌లు రిజర్వ్‌చేశారు**

అశ్వారావుపేట-ప్రభాతవార్త

జీవితంలో కొన్ని సంఘటనలు చాలా విచిత్రంగా ఉంటాయి. జలగం వెంగళరావు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఆయనే స్వయంగా మంజూరు చేసి నిర్మించిన పెదవాగు ప్రాజెక్ట్ 2024 జూలై వరదల్లో నామరూపాల్లేకుండా కొట్టుకుపోయింది. దీని పునరుద్ధరణ... కాదు..కాదు పునర్జన్మ అనేది మళ్ళీ ఆయన తనయుడు మాజీ మంత్రి జలగం.ప్రసాదరావు చేతులమీదుగా సాకారం కాబోవడం నిజంగా ఇదేదో ప్రకృతి ధర్మమేనేమో అనిపిస్తుంది. యాధృఛ్చికమైనా గానీ కాస్త విచిత్రం కూడాను. నేరుగా విషయంలోకి వస్తే., "నేషనల్ కమీషన్ ఫర్ షెడ్యూల్డ్‌ట్రైబ్స్" ప్రతినిధులు ఈనెల 17 సాయంత్రం 6.30కి శిధిలమైన ప్రాజెక్ట్ దుస్థితిని కళ్లారా చూడ్డానికి వస్తున్నారు. ఈ పర్యవసానం అంత ఆషామాషీ వ్యవహారం కాదు. కమీషన్ ఛైర్మెన్-ఇతర సభ్యులు., సాక్షాత్తూ భారత రాష్ట్రపతి ద్వారా నియమించబడతారు. 19-02-2004 నుంచీ మొదలైన కమీషన్ రాజ్యాగంలోని 89వ అధికరణ ద్వారా ఉద్భవించింది. అందువల్ల విస్తృతమైన రాజ్యాంగాధికారాలు కలిగి ఉన్న స్వయంప్రతిపత్తి సంస్థ. మారుమూల అమాయక ఆదివాసీల హక్కులను కాపాడుతూ వారికి అన్నిరకాల రక్షణ కలిగించడం, అదే సమయంలో ఆర్థిక సామాజిక సమతుల్యతలకు వెన్నదన్నుగా నిలబడ్డం స ంఘ ప్రధాన ధ్యేయం. ముఖ్యమైన విషయం ఏమంటే సివిల్ కోర్టులకుండే న్యాయ పరిధి దీనికీ ఉంటుంది. దేశంలోని ఏ ప్రాంతంలోనైనా ఏదైనా గిరిజన హక్కులకు భంగం వాటిల్లితే అందుకు బాధ్యులైనవారికి "సమన్‌పంపి" "ఎగ్జామిన్‌చేసే" జ్యుడిషియల్ పవర్స్ కలిగి ఉన్నది. పైగా ఈ కమీషన్ ఏటా తమ వార్షిక నివేదికలను రాష్ట్రపతికి సమర్పిస్తుంది. తదనుగుణంగా అత్యున్నతస్థాయి సమీక్ష జరిగి, అన్నిరకాల పరిష్కారాలూ అనివార్యంగా చూపాలి. ఈ ఉపోద్ఘాతమంతా ఎందుకంటే., ఇంతటి ప్రాధాన్యత గల కమీషన్ ఇప్పుడు "పెదవాగు ప్రాజెక్ట్ దుస్థితిని" అధ్యయనం చేయడాని రావడం నిజంగా ఆయకట్టు రైతుల అదృష్టమనే చెప్పాలి. ఇందుకు మాజీ మంత్రి జలగం ప్రసాదరావు తనకున్న ఉన్నతస్థాయి పరిచయాలతో ఈ ఏర్పాటు చేయడం ముదావహం. కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి హోదా గల ఎన్‌సిఎస్‌టి సభ్యులు జతోత్‌హుస్సేన్, ఇతర సభ్యులు డాక్టర్ పి కళ్యాణ్‌రెడ్డి, అశోక్‌కుమార్ లక్కర్స్ ల నేతృత్వంలోని కమీషన్., డ్యాం ని పరిశీలిస్తుంది. ఈమేరకు ఢిల్లీ నుంచి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలందాయి. రవాణాతో పాటుగా వీరి రక్షణ కోసం అన్ని ఏర్పాట్లూ చూడాలని రాష్ట్ర డిజిపి ని ఆదేశించారు. అవసరమైన అన్ని ప్రదేశాల్లో అందుబాటులో ఉన్న గెస్ట్‌హౌస్‌లను ఇప్పటికే రిజర్వ్‌చేసి పెట్టారు.

## ఎందుకింత ప్రాధాన్యత ?

నేషనల్ కమీషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ డెలిగేట్స్ పెదవాగు ప్రాజెక్ట్‌ని సందర్శించి అధ్యయనం చేయడం సాధారణ విషయం కాదు. పై పంక్తుల్లో చెప్పినట్లు వీరి నివేదికలు నేరుగా దేశాధ్యక్షులవారికి సమర్పిస్తారు. ఏక్షన్ టేకెన్ రిపోర్టులు (ఎటిఆర్) కూడా తప్పకుండా ఫైల్‌చేయాల్సి ఉంటుంది. ఇంతటి అధికారాలు గల సంస్థ డ్యాం ని సందర్శించడం ద్వారా వచ్చే ప్రయోజనాలేంటో పరిశీలిద్దాం. నిజానికి 1977 లో అప్పటి ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్ట్‌ని "ట్రైబల్ సబ్ ప్లాన్" కిందనే మంజూరుతెచ్చి నిర్మించారు. 2450 గిరిజన కుటుంబాలు దీనిద్వారా బతుకుతాయని ఆనాటి నివేదికల్లో పొందుపరచి మరీ ప్లానింగ్ కమీషన్ని ఒప్పించి ఆరోజుల్లోనే ఇందుకోసం రూ.3.76కోట్ల నిధులను జలగం సాధించగలిగారు. అంటే పూర్తిగా ఈ నిర్మాణం గిరిజనుల వ్యవసాయ అవసరాలు తీర్చడం తద్వారా వారి ఆర్థిక సామాజిక స్థితిగతులను మెరుగుపరచడం అనే లక్ష్యం కోసమే కాబట్టి, ప్రస్తుత ఎన్‌సి ఎస్‌టి (నేషనల్ కమీషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్) కూడా ఇలాంటి మౌలిక సదుపాయాల కల్పన కోసమే నియమించబడింది కాబట్టి, పెదవాగు పునరుద్ధరణ అనే అంశంమీద కమీషన్ ఖచ్చితంగా దృష్టిపెట్టితీరుతుంది. మరో ప్రధానమైందేమంటే., పూర్తిగా ధ్వంసమైన ఈ ప్రాజెక్ట్ పునర్నిర్మాణం ఒక్క తెలంగాణా తో అవ్వదు. మనవాటా ఇందులో కేవలం 15శాతం మాత్రమే ఉండగా, పొరుగునున్న ఎపి వారు 85శాతం ఖర్చు భరించాలి. ఈరెంటి సమన్వయంతో మాత్రమే ఇది సాకారమవుతుంది. కానీ రెండు రాష్ట్రాలమధ్యన వారధిగా పనిచేసి, అవసరమైన మంజూరీలు తెచ్చేదెవరు ? దగ్గర దగ్గర ఏడాది కావస్తున్నా ఈ విషయంలో ఒక్కడుగు కూడా పడలేదు. అందుకు సవాలక్ష కారణాలు. అంతేకాకుండా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు వారి చొరవ కూడా దాదాపు లేదు. మరి ఇలాంటి పరిస్థితుల్లో రెండు రాష్ట్రాల ఆర్థికమంజూరీలతో ముడిపడి ఉన్న ఈ వ్యవహారాన్ని., ఇప్పుడు నేరుగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని రాజ్యాంగ ప్రతిపత్తి గల్గిన ఎన్‌సిఎస్‌టి నే రంగంలోకి దిగినప్పుడుఈశాంక్షన్స్ కి విఘ్నాలు తొలగిపోయే అవకాశాలే అధికంగా ఉంటాయి. అందునా ఈ సాగునీటి రిజర్వాయర్ గిరిజన వ్యవసాయ అవసరాలకోసమే కదా. కమీషన్ పనిచేయాల్సింది అందుకేగా. కాబట్టి ప్రస్తుత పర్యవసానం చాలా ప్రాధాన్యతలను సంతరించుకున్నది. దీనికోసం కృషి చేసి కమీషన్ ని ప్రాజెక్ట్ వైపు నడిపించబోతున్న మాజీ మంత్రి జలగం ప్రసాదరావు గురువారం సాయంత్రం ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఏదోటి చేసి పెదవాగు ప్రాజెక్ట్‌కి ప్రాణప్రతిష్ఠ చేయాల్సిందేనని అన్నారు. దీని కోసం తాను ఎంతటిశ్రమకైనా వెనకడుగు వేసేది లేదని తేల్చి చెప్పారు. ఈ మేరకు ఆయన గుమ్మడల్లి, నారాయణపురం, బచ్చువారి గూడెం, తదితర గ్రామాల ఆయకట్టు రైతులతో సమావేశమయ్యారు. కమీషన్ ముందు ఏవిధమైన విజ్ఞప్తులు పెట్టాలో వారందరికీ ఆయన అనేక సూచనలు చేశారు. మరుసటి రోజున అంటే 18 వ తారీఖు కూడా ఎన్‌సిఎస్‌టి బృందం అశ్వారావుపేట మండలంలోనే ఉంటుందని, పండువారిగూడెం-గాండ్లగూడెం-కావడిగుండ్ల గ్రామాల్లో స్థానిక గిరిజనులతో ముఖాముఖి ఏర్పాటయిందని, పోడు వ్యవసాయం దరిమిలా ఉత్పన్నమైన సమస్యలపై కమీషన్ వారితో చర్చిస్తుందని ప్రసాదరావు చెప్పారు.

# ఏడు నెలలో సత్తుపల్లికి గోదారి జలాలు

**ఉగాదికి కల్లూరు గూడెంలో పామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన**

**ఆగస్టు 15 నాటికి గ్రీన్ ఫీల్డ్ రోడ్డు జాతి కి అంకితం**

**యాతాలకుంట ప్రాజెక్ట్ వద్ద మంత్రి తుమ్మల**

సత్తుపల్లి మార్చి 13 ప్రభాతవార్త

సత్తుపల్లి ప్రాంత రైతాంగానికి రానున్న ఏడు నెలల కాలంలో గోదావరి జిల్లాలను తీసుకొచ్చి వారి భూములు సస్యశ్యామలం చేయటమే లక్ష ్యంగా పెట్టుకున్నావని వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చెప్పారు. యాతాలకుంట గ్రామంలో జరుగుతున్న సీతారామ ప్రాజెక్టు తన్నెల్ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



స్వయంగా ట్రాక్టర్ నడిపి గురువారం పరిశీలించారు. తన్నెల్ 1700 కిలోమీటర్లు



పొడవులో పనులు జరుగుతుండగా ఈ ప్పటి వరకు 1100 మీటర్లు పనులు పూర్తి చేసినట్లు ఇరిగేషన్ శాఖ ఎస్సీ శ్రీనివాసరెడ్డి మంత్రి తుమ్మలకు వివరించారు. మిగతా 600 మీటర్ల తన్నేల్ పూర్తి అవ్వాలంటే మరో ఏడు నెలలు పడుతుందని వివరించారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ నా రాజకీయ లక్ష ్యం చిరకాల కోరిక సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తొమ్మిది లక్షల ఎకరాలకు సాగునీరు అందించి సస్య శ్యామలం చేయటమే నా లక్ష ్యం అని తుమ్మల ఈ సందర్భంగా గుర్తు చేశారు. భవిష్యత్తులో రైతులు వరికి బదులు ఉద్యానవన పంటలైన పామాయిల్ పంటలు సాగు చేసి లబ్ధి పొందాలని తుమ్మల అన్నారు. ఉగాది నాటికి ఏంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామంలో అధునాతన టెక్నాలజీతో నూతన పామాయిల్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేయనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తుమ్మలన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరగని అభివృద్ధి సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో నియోజకవర్గాన్ని తీర్చిదిద్దామని ఈ సందర్భంగా తుమ్మల అన్నారు. ఆగస్టు 15 నాటికి ఖమ్మం టుదేవరపల్లి వరకు 163 కిలోమీటర్ల దూరం వరకు నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పనులు ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నామని తుమ్మల అన్నారు. అన్ని శాఖల అధికారులు తారతమ్య భేదాలు లేకుండా ఐక్యమత్యంగా ఉండి పనులు చేయాలని తుమ్మల అధికారులు సూచించారు. గోదావరి జలాలు సీతారామ ప్రాజెక్టు ద్వారా 100 కోట్ల రూపాయలు హెచ్చించి ఏనుకూరు జూలూరుపాడు మీదగా ఇటీవల వైరా ప్రాజెక్టుకు సాగునీరు విడుదల చేయడం జరిగిందని తుమ్మల అన్నారు.

సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామానికి చెందిన రైతులకుసీతారాం ప్రాజెక్టులో పోయిన భూములకు, ప్రాజెక్టు పనులకు రూ 50 కోట్ల రూపాయలు ఇటీవల విడుదల చేయటం జరిగిందని తుమ్మల చెప్పారు. బొగపాడు ఫుడ్ పార్క్ లోకిరెండో కొత్తగా పరిశ్రమలో రానున్నాయని, రాష్ట్రంలో 21 లక్షల మందికి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేయటం జరిగిందని ఈ సందర్భంగా తుమ్మల గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర మట్టా దయానంద్ విజయకుమార్ ఖమ్మం కొత్తగూడెం జిల్లా కలెక్టర్లు ముజుముల్ ఖాన్, జితేష్ వి పాటిల్ కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేంద్ర గౌడ్ సీతారామ ప్రాజెక్టు ఎస్సీ ఈ శ్రీనివాస్ రెడ్డి ఈ ఈ సురేష్ కుమార్ డి ఈ చంద్రశేఖర్ జేఈ నరసింహారావు అధికారులు అన అధికారులు హాజరైన వారిలో

## స్థానిక సమస్యలను పరిష్కరించాలి

తల్లాడ, మార్చి 13, ప్రభాతవార్త



స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల పరిధిలోని గోపాలపేట, మల్లారం, కుర్నవల్లి గ్రామాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యాలయాల ముందు ధర్నా అనంతరం గ్రామ పంచాయితీ కార్యదర్శులకు సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ సర్పంచ్‌ల పదవీకాలం పూర్తై సంవత్సర కాలం దాటిన నేటి వరకు పంచాయితీ ఎన్నికలు నిర్వహించని ఫలితంగా గ్రామాల్లో పాలన అస్తవ్యస్తంగా ఉందని, అంతర్గత రోడ్లు, త్రాగునీరు, కరెంట్ సౌకర్యం తదితర సమస్యలన్నీ కుంటుపడుతున్నాయని అన్నారు. వచ్చే బడ్జెట్‌లో ఈ పథకాలన్నింటికి రూపకల్పన చేసి నిధులు కేటాయించి, ఖర్చు చేయాలని లేని పక్షంలో ప్రజలందరిని సమీకరించి పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, శీలం ఫకీరమ్మ, పేరసాని వెంకటయ్య, మేడి భిక్షం, కట్ట దర్గయ్య, ఐలూరి రామిరెడ్డి, దూల జనార్ధన్, మేడి కృష్ణయ్య, సుంకర కృష్ణయ్య, పేరసాని లత, పేరసాని సత్యనారాయణ, కూచిపూడి రమేష్, యాచారపు నరసింహారావు, ఐలూరి సత్యనారాయణరెడ్డి, ఎక్కిరాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.